నవ తరంగాలు
నిజం కోసం నిరంతర యుద్ధం
WWW.NAVATARANGALU.COM
దిన పత్రిక
సోమవారం 9 -8-2021 హైదరాబాద్ వరంగల్ నల్గొండ సం పుటి : 1 సంచిక : 17 పేజీలు : 8 వెల : 5

"కేసీఆర్ ఒక్కరే రాజకీయాలు చేయాలా? శాస్త్రీయ అధ్యయనం చేపట్టకుండా సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రకటించారని విమ ర్శించారు. ఏడేళ్లుగా లేని ఈ పథకం.. హుజూ రాబాద్ ఉప ఎన్నిక ముందే ఎందుకొచ్చిందో దళిత మేధావులు ఆలోచించాలి.. మీరే..."

బండి మొగిలి
నవ తరంగాలు ఎడిటర్

కేసీఆర్ ఒక్కరే

రాజకీయాలు చేయాలా?

ప్రవీణ్‌కుమార్‌కు దాడులు, ప్రాణభయం కొత్తకాదు. కేసులు, జైలుకెళ్లడం గురించి ఆలోచిస్తే మా లక్ష్యాన్ని చేరుకోలేం. వెయ్యి కేసులైనా బాధపడను. నా ఒక్కడిపై కేసులు పెడితే ఆగుతదా? నన్ను ఒక వ్యక్తిగా, ఒక రిటైర్డు అధికారిగా చూస్తే అంచనా తప్పినట్లే. లక్ష మంది ప్రవీణ్‌కుమార్‌లు వస్తరు.

ఏడేళ్లుగా లేని ఈ పథకం ఇప్పుడే ఎందుకొచ్చింది?

పాపం దళిత ఐపీఎస్ అని సీఎం అనడమేంటి?

ఫాంహౌస్‌ల్లాంటి బందిఖానాలు సృష్టించుకోను

నవ తరంగాలు , హైదరాబాద్

రాజకీయాలు ఏ ఒక్కరికో పరిమితం కావని మాజీఐపీఎస్‌అధికారిఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్ అన్నారు. కులాలు, మతాల పేరిట, హత్యలు చేసి, అత్యాచారాలు చేసి బహుజనులను రాజకీ యా టలకు దూరంగా పెట్టారని ఆరో పిం టచారు. బహుజనులు రాజకీయాలు నేర్చుకుంటే తప్పేంటని, కేసీఆర్ ఒక్కరే రాజకీయాలు చేయాలా? అని ప్రశ్నించారు. శాస్త్రీయ అధ్యయనం చేపట్టకుండా సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రకటించారని విమ ర్శించారు. ఏడేళ్లుగా లేని ఈ పథకం.. హుజూ రాబాద్ ఉప ఎన్నిక ముందే ఎందుకొచ్చిందో దళిత మేధావులు ఆలోచించాలన్నారు.

ముగిసిన ఒలింపిక్స్

19 రోజులపాటు మొత్తం ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన ఈ ఆటల పండుగ





బల్లెం వీరా!

పదేళ్లా.. ఇరవయ్యేళ్లా.. ఏభైయ్యేళ్లా.. నీరజ్ అసాధారణ ప్రతిభతో 87.58 మీ. దూరం విసిరిన ఆ బల్లెం వందేళ్ల కలను సాకారం చేసింది. 1900లో బ్రిటిష్ ఇండియన్ అథ్లెట్ నార్మన్ పిచర్డ్ బరిలోకి దిగినా.. ఒలింపిక్స్‌లో అసలు సిసలు భారత జట్టు ప్రాతినిధ్యం1920 నుంచే మొదలైంది. నీరజ్ గెల్చిన స్వర్ణమే భారత్‌కు ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో దక్కిన ఏకైక పతకమయ్యింది.

ఎప్పుడొస్తే ఏమిటి.. బుల్లెట్ దిగిందా... లేదా అనే తరహాలోనే ఒక్కడొచ్చాడు.. ఫేవరెట్లుగా అనుకున్న వారంతా ఉసూరుమనిపిస్తూ నిష్క్రమిస్తున్న వేళ.. అయ్యో.. ఈసారి కూడా స్వర్ణ కాంతులకు నోచుకోలేమా అని దిగాలు పడుతున్న వేళ.. ఆ ఒక్కడు బరిలోకి దిగాడు. భారత క్రీడాంశాల చిట్టచివరి రోజున తన పదునైన బల్లెంను చేతబట్టి..ప్రత్యర్థుల ఊహకు కూడా అందనంత దూరాన విసిరి.. ఏకంగా 'స్వర్ణ' హారాన్నే అఖండ భారతావని మెడలో అలంకరించిన ఆ మొనగాడి పేరు నీరజ్ చోప్రా.. 136 కోట్ల మంది కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన ఓ అద్భుతాన్ని 23 ఏళ్ల కుర్రాడు ఆవిష్కరించిన మహత్తర సందర్భమది.

టోక్యో:

ఒలింపిక్స్ ఘనంగా ముగిశాయి. 19 రోజులపాటు మొత్తం ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన ఈ ఆటల పండుగ..ఆదివారంక్లోజింగ్ సెర్మనీతో సాయొనారా (గుడ్‌బై) చెప్పింది. ముగింపు సందర్భంగామరోసారిఅన్ని దేశాలకు చెందిన అథ్లెట్లు తమ జాతీయ పతాకాలతో స్టేడియంలోకి వచ్చారు. ఇండియా తరపున బ్రాంజ్ మెడల్ విన్నర్, రెజ్లర్ భజరంగ్ పూనియా త్రివర్ణ పతాకంతో సందడి చేశాడు. కరోనా మహమ్మారి వణికస్తున్న సమయంలో విజయవంతంగా ఈ విశ్వక్రీడా సంబరాన్ని నిర్వహించిన టోక్యోకుఅథ్లెట్లుకృతజ్ఞతలుతెలిపారు. క్లోజింగ్ సెర్మనీ ప్రారంభంలో జపాన్ క్రౌన్ ప్రిన్స్ అకిషినో, ఐఓసీ అధ్యక్షుడు థామస్ బాక్‌తో కలిసి స్టేడియంలోకి వచ్చారు.

మూడేళ్లతర్వాత2024లోఈగేమ్స్‌ను నిర్వహించడానికి ఫ్రాన్స్ రాజధాని పారిస్‌సిద్ధమవుతోంది.క్లోజింగ్ సెర్మనీ సందర్భంగానే మెన్స్, వుమెన్స్ మారథాన్ విజేతలకు మెడల్స్ అందజేశారు. కెన్యాకు చెందిన పెరెస్ జెప్‌చిర్‌చిర్ మహిళల మారథాన్ విజేతగా నిలిచింది. ఆ తర్వాతి స్థానంలో కెన్యాకే చెందిన బ్రిగిడ్ కోస్గీ , మూడో స్థానంలో మోలీ సీడెల్ నిలిచింది. ఇక పురుషుల మారథాన్ టైటిల్ నిలబెట్టుకున్నాడు కెన్యాకు చెందిన కిప్‌చోగె. నెదర్లాండ్స్‌కు చెందిన నగీయె, బెల్జియంకు చెందిన అబ్ది రెండు,మూడుస్థానాల్లో నిలిచారు

భళా బజ్‌రంగ్

ఆకలితో ఉన్న సింహంకన్నా గాయపడ్డదానితోనే ఎక్కువ ప్రమాదకరమంటారు.. స్టార్ రెజ్లర్ బజ్‌రంగ్ పూనియా కూడా అదే రీతిన చెలరేగాడు. స్వర్ణ పట్టు పడతాడని అంతా భావించిన ఈ వరల్డ్ నెంబర్‌వన్ సెమీస్‌లో ఓటమికి దిమ్మతిరిగేలా బదులు తీర్చుకున్నాడు. ప్రత్యర్థికి ఒక్కటంటే ఒక్క పాయింట్ కూడా ఇవ్వకుండా కాంస్య పోరును ఏకపక్షంగా మార్చేశాడు.

రెజ్లింగ్‌లో బజరంగ్ పూనియా భారత జోరును కొనసాగించాడు. 65కేజీ పురుషుల ఫ్రీస్టయిల్ విభాగంలో అతడు దేశానికి కాంస్య పతకం అందించాడు. సెమీఫైనల్లో ఓడిన బజరంగ్ మూడో స్థానం కోసం జరిగిన పోరులో తలపడ్డాడు. దీంట్లో కజకిస్థాన్‌కు చెందిన దౌలత్ నియాజ్‌బెకోవ్‌ను 8-0 తేడాతో చిత్తు చేశాడు. 2019 వరల్డ్ చాంపియన్‌షిప్ సెమీస్‌లో బజరంగ్ ఇదే ప్రత్యరిపై త్రుటిలో ఓటమిపాలయ్యాడు. పిన్‌డౌన్ చేయాలని చూసినా బజరంగ్ చాన్స్ ఇవ్వలేదు. అటు ప్రత్యర్థిని మరోసారి కిందపడేయడతో 8-0తో తిరుగులేని స్థితికి చేరుకున్న బజరంగ్ కాంస్యం అందుకున్నాడు.

కోమటిరెడ్డి సంచలన ప్రకటన

యాదాద్రి-భువనగిరి :భువనగిరి పార్లమెంట్ స్థానంలో రోడ్లు,పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తే ఎమ్మెల్యే, ఎంపీ పదవులకు రాజీనామా చేస్తామని.. వచ్చేఎన్నికల్లోపోటీకూడాచేయమని, కావాలంటే బాండ్ రాసి ఇస్తామని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలనప్రకటనచేశారు.చౌటుప్పల్ మండలంలో కాంగ్రెస్ సర్వ సభ్య సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వివిధ పనులకు సంబంధించి.. కాంట్రా క్టర్లకు రూ.1,350 కోట్ల

వివరాలు 8లో

అనాధలకు ప్రభుత్వమే తల్లీతండ్రి కొత్త చట్టం అమలుకు నిర్ణయం

నవ తరంగాలు , హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలో అనాధలు, అనాధాశ్రమాలు, కోవిడ్ వల్ల అనాధలయిన వారిస్థితిగతులు ఉత్తమంగాతీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు సీఎం కేసిఆర్, గిరిజన, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అధ్యక్షతన ఏర్పాటయిన క్యాబినెట్ సబ్ కమిటీ ప్రభుత్వమే తల్లిదండ్రిగా మారి అనాధల సంరక్షణ, సంక్షేమం, భవిష్యత్ బాధ్యతలుతీసుకోవాలనిఅభిప్రాయపడింది. దేశంలోనేఅత్యుత్తమమైన,ఆదర్శవంతమైన విధానాన్ని రూపొందించి ప్రభుత్వానికి అందించాలని పేర్కొంది.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో కేబినెట్ సబ్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. దీనికి మంత్రులు కేటీఆర్, ఇంద్ర కరణ్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకరరావు, శ్రీనివాస్ గౌడ్,సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. అనాధల సంక్షేమాన్ని మానవీయ కోణంలో ప్రభుత్వంచూస్తుందని,ఎంతఖర్చుఅయినా భరిస్తుందని, ఈ సబ్ కమిటీ ద్వారా ప్రతిపాదించే పాలసీ దేశం మొత్తం

వివరాలు 8లో

ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు

నవ తరంగాలు ,కరీంనగర్:

మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ''హుజురాబాద్‌లో పోటీ చేద్దాం. కేసీఆర్, హరీష్ వస్తారా? దమ్ముంటే నిజాయితీగా ఓట్లు వేయించుకోండి. ప్రలోభాలు, దావతులు ఆపండి'' అని వ్యాఖ్యలు చేశారు. పోలీస్, ఇంటలిజెన్స్ వాళ్ళను వెనక్కితీసుకోండని, నా మనుషులను బయపెట్టడం ఆపండన్నారు. కనీసం తన డిపాజిట్‌ను టచ్ చేయగలరా? అని ప్రశ్నించారు. టీఆర్ఎస్‌కి హుజురాబాద్ దళితుల మీద ప్రేమ లేదు కానీ వారి ఓట్ల మీద మాత్రమే ప్రేమ ఉందన్నారు. టీఆర్ఎస్ నేతల మాటల్లో, చేతల్లో నిజాయితీ లేదన్నారు.

బోనమెత్తిన గవర్నర్ తమిళిసై

తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాలను ఈరోజు రాజ్ భవన్ ప్రాంగణంలోని అమ్మవారి గుడిలో ఘనంగా జరిగాయి.గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ స్వయంగా బోనం ఎత్తుకొని, గవర్నర్ నివాసం నుండి అమ్మవారి గుడి వరకు నడుచుకుంటూ వచ్చి బోనం సమర్పించారు.గవర్నర్ కుటుంబ సభ్యులు, రాజ్ భవన్ సిబ్బంది, రాజ్ భవన్ పరివార్ కు చెందిన మహిళలు గవర్నర్ తో పాటు బోనం ఎత్తుకొని అమ్మవారికి బోనం సమర్పించారు.

- నవ తరంగాలు ,హైదరాబాద్

కేసీఆర్‌ను గద్దె దించాలి

5

బతుకు దెరువుకు బాసట

సెలూన్లు, లాండ్రీ షాపులు, దోబీ ఘాట్‌లకు ప్రతీనెల 250 యూనిట్ల వరకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ దరఖాస్తులను స్వీకరిస్తోంది.

3

కాంగ్రెస్‌లో కేసీఆర్ దోస్తులెంతమంది

నవ తరంగాలు , హైదరాబాద్:

ఉన్నారనేలెక్కతీస్తున్నారటఅసలైనహస్తం పార్టీ నేతలు. ఇన్నాళ్లు కాంగ్రెస్ సొమ్ము తింటూ గులాబీ బాసుకు గుసగుసలు చెప్పుతున్న వారి చిట్టాపద్దులు అన్నీ హైకమాండ్‌కు ఇప్పుడిప్పుడే చేరుతున్నాయట. ఆపరేషన్ ఆకర్ష్ కంటే ముందు ఆపరేషన్ కోవర్ట్ సంగతేందో చూడాలనుకుంటున్నారట. దీంతో ఇన్నాళ్లూ కాంగ్రెస్ జెండా మోసినట్లు నటిస్తున్న వారు గూడుమారక తప్పని పరిస్థితులు రాబోతున్నాయట. ఇంతకీ కాంగ్రెస్ పార్టీలో కోవర్టులెవరని కొత్త కమిటీ భావిస్తోంది. వారిని గుర్తుపట్టి ఏరిపారేయడం వీరితో సాధ్యమేనా? అనే విషయాలు

ఇంటి దొంగల భరతం పట్టాల్సిందే..

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పునర్‌వైభవం సాధించాలంటే ఇంటిదొంగల భరతం పట్టాలని డిసైడ్ అయిందట కొత్త పీసీసీ కమిటీ. హస్తం పార్టీలో ఉంటూ అధికార టీఆర్ఎస్‌కు..

పార్టీ గుట్టు విప్పుతున్నవారి సంగతి ఏందో చూడాలని అనుకుంటున్నారట. కోవర్టులను ఏరిపారేయకుంటే ఎన్ని ఆకర్షణమంత్రాలేసినా చింతకాయలు రాలయని భావిస్తున్నారట. కాంగ్రెస్ కండువా కప్పుకుని గుండెలో గులాబీలు నింపుకుంటున్నవారి భజన రహస్యాన్ని బద్దలు కొట్టాలని చూస్తున్నారట.

నిజం కోసం నిరంతర యుద్ధం
నవ తరంగాలు
WWW.NAVATARANGALU.COM
దిన పత్రిక

మనది నెంబర్ వన్ సిటీ: కేటీఆర్



నవ తరంగాలు ,బాలానగర్:

దేశంలో ఏ నగరంలో జరగని అభివృద్ధి హైదరాబాద్ నగరంలో జరిగింది. అందుకే మన సిటీ నెంబర్ వన్ స్థానంలో ఉందని గర్వంగా చెప్పగలం..' అని ఐటీ,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఎల్‌బీఎస్ నగర్‌లో జలమండలి ఆధ్వర్యంలో నిర్మించనున్న మురుగునీటి శుద్ధి కేంద్రానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రేటర్ నగరం రోజు రోజుకి విస్తరిస్తోందని, ఉపాధి అవకాశాలు పెరిగాయని, పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు వస్తుండటంతో ప్రజలు నగరం నలుమూలలకు తమ కార్యకలాపాల్ని విస్తరిస్తున్నారని చెప్పారు. ఒకప్పుడు ఎంసీహెచ్ 150 నుంచి 160 చదరపు కిలోమీటర్ల మేరకు ఉండేదని, జీహెచ్ఎంసీగా రూపాంతరం చెందిన తర్వాత నగరం 625 చదరపు కిలోమీటర్ల మేరకు పెరిగిందన్నారు. దీంతో ప్రతిరోజు నగరంలో 1950 మిలియన్ లీటర్ల మురుగునీరు ఉత్పన్నమవుతోందని,దీనిలో 94 శాతం మురుగు నీరు గ్రావిటి ద్వారా మూసీనదిలోకి వెళుతుందని పేర్కొన్నారు. మురుగు నీటిని శుద్ధి చేయకుంటే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలుపుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల భోలక్‌పూర్‌లో మంచినీరు కలుషతిమై 9 మంది చనిపోయారని మంత్రి గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం 40 శాతం మురుగునీటిని శుద్ధిచేస్తున్నామని అన్నారు. నగరం చుట్టూ ఉన్న చెరువులను సుందరీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

'మూసీ నదిని జీవనదిగా మార్చాలి. మన నగరాన్ని విశ్వనగరంగా మార్చాలి. ఇందుకు అందరూ సహకరించాలి' ప్రజలు నాలాలు, మురికి కాల్వల్లో చెత్తను వేయవద్దని చెప్పారు. మనందరం కలిసి మన పిల్లలకు మెరుగైన భవిష్యత్తును అందిద్దాం అన్నారు. ఈ సందర్భంగా హాజరైన మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధి మన రాష్ట్రంలో జరుగుతోందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళిత బంధు పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తాను అడిగిన వెంటనే నియోజకవర్గంలోని 9 చెరువులకు నిధులు మంజూరు చేశారని కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఇదేం విచిత్రం.. షీ టాయిలెట్లలో షాపులా?

నవ తరంగాలు ,రామంతాపూర్:

వివిధ పనుల నిమిత్తం ఇళ్లనుంచి బయటకు వచ్చే నగర మహిళలు అత్యవసర పరిస్థితుల్లో కాలకృత్యాలు తీర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళల ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వం, జీహెచ్ఎంసీ షీ టాయిలెట్ల ఏర్పాటు చేసింది. అయితే వాటి నిర్వహణ అగమ్య గోచరంగా తయారవడం మహిళల పాలిట శాపంలా తయారవుతోంది.

వివరాలివీ... రామంతాపూర్ నుంచి ఉప్పల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ఐడీఏ ఉప్పల్ సమీపంలో మోడ్రన్ బేకరీ ఎదురుగా ఉన్న బస్టాండ్ ఆనుకొని షీ టాయిలెట్‌ను ఏర్పాటు చేశారు. ఈ షీ టాయిలెట్లను బస్సుల కోసం ఎదురు చూసే మహిళలతో పాటు స్థానికంగా ఉన్న ఐడీఏ ఉప్పల్‌లో పలు ఫ్యాక్టరీలో పనిచేసేమహిళాకార్మికులువినియోగిస్తుంటారు. అయితే షీ టాయిలెట్ అని చూడకుంగా వీటినిఆనుకొనిషాపులుఏర్పాటుచేశారు. ఈషాపులనుపురుషులేనిర్వహిస్తున్నందున చాలామంది మహిళలు షీ టాయిలెట్లను ఉపయోగించడానికి ఆసక్తి చూప డంలేదు. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు, అసౌకర్యాలకు గురవు తున్నారు. ఈ టాయిలెట్లను ఆనుకొని ఉన్నషాపులను దూరంగా తరలించాలని లేదా ఈ షీ టాయిలెట్‌ను మహిళలే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ విఫలం: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్:మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ విఫలమయ్యారని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడేళ్లుగా హైదరాబాద్ పరిస్థితిలో ఎలాంటిమార్పురాలేదన్నారు.వరద బాధితులకు రూ.10 వేలు ఇస్తామని చెప్పి రూ.600 కోట్లు విడుదల చేసి.. వరద బాధితుల పేరుతో రూ.300 కోట్లు టీఆర్ఎస్ నేతలు దోచుకున్నారని ఆరోపించారు. దళిత బందు తెచ్చామని గొప్పలు చెప్పే ప్రభుత్వం.. దళిత కార్మికులు చనిపోతే... వారి కుటుంబాలను పట్టించుకోలేదని దుయ్యబట్టారు. ఇద్దరు దళితులు చనిపోతే పరామర్శించడానికిజీహెచ్ఎంసీ అధికారులు రాలేదని తప్పుబట్టారు. అంతయ్య మృతదేహం గాలింపు చర్యలు వేగవంతం చేయాలన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి నష్ట పరిహారం ఇవ్వాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

మొహర్రం ఏర్పాట్లపై సీపీ సమావేశం

నవ తరంగాలు ,చార్మినార్

మొహర్రం సంతాప దినాలు పురస్కరించుకుని నగర పోలీసులు, జీహెచఎంసీ అధికారులు, ముస్లిం మత పెద్దలతో శుక్రవారం సాలార్ జంగ్ మ్యూజియంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశం జరిగింది. సీఎం అంజనీకుమార్ మాట్లాడుతూ గతేడాది కొవిడ్ కారణంగా దేశంలో ఎక్కడా సంతాపదినాలుజరగలేదని, నగరంలో కొవిడ్ నిబంధనలు పాటిస్తూ సంతాపదినాలు జరిగాయన్నారు.

ఈసారీ భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్వాహకులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మత పెద్దలు పలు సూచలను చేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు డీఎస్ చౌహాన, షికా గోయల్, దక్షిణ మండలం డీసీపీ గజరావు భూపా ల్, టాస్క్‌ఫోర్స్ డీసీపీ చక్రవర్తి, యాకుతపురా ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రి, ఎమెల్సీ రియాజుల్ హసన ఆఫంది,జీహెచఎంసీజోనల్ కమిషనర్ అశోక్ సామ్రాట్, షియా ముస్లిం మత పెద్దలు వహిద్ అహ్మద్, తఖియుద్దీన, నిసారుస్సేహైదర్ ఆగా, ఫిరాసత ఆలీ బాక్రీ పాల్గొన్నారు.

రైలులో చోరీకి రైల్వేదే బాధ్యత

నగల విలువ రూ. 14 లక్షలు.. పోయిన నగదు 3 లక్షలు చెల్లించాల్సిందే

మానసిక వేదనకు మరో రూ. 50 వేలు

తీర్పు ఇచ్చిన వినియోగదారుల ఫోరం

నవ తరంగాలు ,హైదరాబాద్

''రైలులో చోరీకి రైల్వేదే బాధ్యత. ప్రతి ప్రయాణికుడు వినియోగదారుడే. భద్రత కల్పించాల్సిన బాధ్యతరైల్వేవర్గాలదే.చోరీకి గురైన నగల విలువ, నగదును బాధితురాలికి చెల్లించాల్సిందే'' అని వినియోగదారుల ఫోరం తీర్పునిచ్చింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. నగరానికి చెందిన శీతల్ ముఖర్జీ బెంగళూరులో ఉన్న తన ఆడపడుచు నిశ్చితార్థానికి బంధుమిత్రులతో కలిసి హాజరయ్యేందుకు 2017 ఆగస్టు 11న యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ఎస్-9 స్లీపర్‌కోచ్‌లో 57, 58, 60, 62, 64, 69 బెర్త్‌లను రిజర్వ్ చేసుకున్నారు. నిశ్చితార్థానికి అవసరమైన ఎంగేజ్‌మెంట్ రింగ్,నగలు,రూ.3లక్షలు సూట్‌కేస్‌లో భద్రపరిచి తీసుకెళ్లారు. ఆ తర్వాతి రోజు బెంగళూరులో రైలు దిగి ఆడపడచుఇంటికివెళ్లిచూడగా..సూట్‌కేసు కిందిభాగానికి కన్నం వేసిన దుండగులు.. రూ. 14.01 లక్షలు విలువ చేసే నగలు, రూ.3లక్షలు,పట్టుచీరలుదొంగిలించినట్లు గుర్తించారు. అదేరోజు సాయంత్రం యశ్వంత్‌పూర్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులను పలుమార్లు సంప్రదించినా ఎలాంటి స్పందన లేకపోవడంతో వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించారు.ఫోరం-2ప్రెసిడెంట్ జస్టిస్ వక్కంటి నర్సింహారావు, సభ్యులు జస్టిస్ పీవీటీఆర్ జవహర్‌బాబు, జస్టిస్ ఆర్ఎస్ రాజశ్రీతో కూడిన ధర్మాసనం ఈ వ్యాజ్యంపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా రైల్వే పోలీసులు తమ వాదనలు వినిపిస్తూ.. చోరీ బెంగళూరులో జరగడం వల్ల కేసును అక్కడి ఫోరానికి బదిలీ చేయాలని కోరారు. తాము గవర్నమెంట్ రైల్వే పోలీసు(జీఆర్పీ)అని, రైల్వేతో సంబంధం ఉండదని వివరించారు. రిజర్వ్ అయిన లగేజీకే తమ భద్రత ఉంటుందని, ప్రయాణికుల వ్యక్తిగత సామగ్రి భద్రతకు ఉండదని పేర్కొన్నారు. తాము విలువైనవస్తువులుతీసుకెళ్తున్నామని ముందుగా పోలీసులకు సమాచారం అందజేయలేదని వివరించారు. బాధితురాలు స్టేషన్ నుంచి బయటకు వెళ్లాక చోరీ జరిగి ఉండవచ్చు కదా? అని అనుమానం వ్యక్తం చేశారు. దీనికి బాధితురాలు స్పందిస్తూ.. ''మేము ప్రయాణించింది రిజర్వ్ బోగి. అందులో టికెట్ రిజర్వ్ కాని వారు.. ఆగంతుకులు కూడా తచ్చాడారు. అలాంటి వారిని కట్టడి చేయాల్సిన బాధ్యత రైల్వే సిబ్బందిదే. కొంతమం ది ప్లాట్‌ఫాం టికెట్‌తో రిజర్వ్ బోగీల్లోకి చొరబడుతున్నారు. సరైన భద్రత లేని కారణంగానే నగలు, నగదు చోరీ అయ్యాయి'' అని వాదనలు వినిపించారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. ప్రతి ప్రయాణికుడు వినియోగదారుడేనని వ్యాఖ్యానించింది. ''రిజర్వ్ బోగీల్లో సరైన భద్రతా ఏర్పాట్లు లేవు. చోరీకి గురైన నగల విలువ రూ.14,01,078తోపాటు, రూ. 3 లక్షలు, 9% వడ్డీ కలిపి 45 రోజుల్లో చెల్లించాలి. మానసిక వేదనకు గురిచేసినందుకు రూ. 50 వేల పరిహారం, కోర్టు ఖర్చుల నిమిత్తం మరో రూ. 5 వేలు చెల్లించాలి''అనిరైల్వేశాఖనుఆదేశించింది.

చక్కెర సరఫరా చేస్తామని రూ. 1.25 లక్షలు కాజేత

నవ తరంగాలు , హిమాయత్‌నగర్

ఓ ఫ్యాక్టరీ నిర్వాహకుడు సైబర్ కేటుగాళ్ల చేతికి చిక్కి రూ. లక్ష రూపాయలకు పైగా పోగొట్టుకున్నాడు. చార్మినార్‌కు చెందిన కేవీ రాజు చాక్‌లెట్ తయారీ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నాడు. తక్కువ ధరలో హోల్‌సేల్‌గా చక్కెర కొనుగోలు చేయాలనుకుని గూగుల్‌లో షుగర్ హోల్‌సేల్ సప్లయర్స్ కోసం వెతికాడు.

చక్కెర తయారీ, హోల్‌సేల్ సప్లై పేరుతో ప్రకటన మాదిరిగా ఉన్న ఫోన్ నంబర్‌లో సంప్రదించాడు. ఫోన్ ఎత్తిన వ్యక్తి తాను సౌత్ ఇండియాలో అనేక ఫ్యాక్టరీలకు చక్కెర సరఫరా చేస్తానని నమ్మించాడు. అడ్వాన్స్ చెల్లిస్తే చక్కెర పంపిస్తానని, మిగతా డబ్బు సరుకు అందిన తర్వాత చెల్లించాలని చెప్పాడు. నమ్మిన రాజు అతడి బ్యాంక్ అకౌంట్‌కు రూ. 1.25 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేశాడు. డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన తర్వాత ఫోన్ చేయడానికి ప్రయత్నించగా నంబర్ కలవలేదు. కొద్ది సేపటికి బ్లాక్ చేసినట్లు వచ్చింది. మోసపోయానని గ్రహించిన బాధితుడు సీటీ సైబర్‌క్రైమ్స్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశాడు.

6 లక్షల మంది రైతులకు రుణమాఫీ

15 నుంచి రైతుల ఖాతాల్లో రూ.1,850 కోట్ల జమ

నవ తరంగాలు ,హైదరాబాద్:

ఆరు లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,850 కోట్ల మేర పంట రుణమాఫీ డబ్బులను జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రూ.25వేల నుంచిరూ.50వేలలోపు పంటరుణాలున్న రైతుల రుణాలను మాఫీ చేస్తూ శుక్రవారం వ్యవసాయ శాఖ రెండు ఉత్తర్వులు జారీ చేసింది. రూ.50 వేల లోపు రుణాలన్నీ మాఫీ చేయాలని, బ్యాంకులు ఈ మొత్తాన్ని ఏ ఇతర బాకీ కింద జమ చేసుకోవద్దని ఆదేశించింది. ఆ సొమ్మును పూర్తిగా పంట రుణమాఫీ కిందే జమ చేయాలని స్పష్టం చేసింది. రుణమాఫీ జరిగిన రైతుల ఖాతా లను జీరో చేసి, కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని సూచించింది. అంశంపై 42 బ్యాంకుల ప్రతినిధులతో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్కే భవన్‌లో సమావేశమయ్యారు.

ఈసందర్భంగాహరీశ్‌రావుమాట్లాడుతూ, రూ.50 వేలలోపు రైతు రుణమాఫీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ నెల 15వ తేదీన సీఎం కేసీఆర్ లాంఛనంగా రూ. 50 వేలలోపు రైతు రుణమాఫీని ప్రకటిస్తారన్నారు. ఆరు లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,850 కోట్లు జమ అవుతాయన్నారు.రుణమాఫీ సొమ్ము జమ కాగానే ముఖ్యమంత్రి పేరుతో రైతు రుణం మాఫీ అయినట్లు లబ్ధిదారుల ఫోన్లకు ఎస్ఎంఎస్ వెళ్లాలని ఆదేశించారు. రైతు రుణమాఫీతో పాటు కొత్త పంట రుణానికి మీరుఅర్హులని..ఆసందేశంలోతప్పకుండా పేర్కొనా లని సూచించారు. బ్యాంకులు సైతం రైతులకు రుణమాఫీ అయినట్లు స్పష్టమైనసందేశంపంపాలన్నారు.మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వానికి అన్ని బ్యాంకులు సహకరించాలన్నారు. ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా రైతులకు రుణమాఫీ మొత్తం చేరవేయాలని కోరారు.

రెండో డోస్‌కూ సమరమే

నవ తరంగాలు ,హైదరాబాద్ :

నగరంలో వ్యాక్సిన్ డోసులు సరిపడినంత ఉండడం లేదు. ఒక్కో కేంద్రంలో కేవలం 50 నుంచి 200 మంది వరకు మాత్రమే టీకాలు వేస్తున్నారు. రద్దీకి అనుగుణంగా టీకాలు రావడం లేదు. బోయిన్‌పల్లి పరిధి సెంటర్ పీటర్స్ స్కూల్ కేంద్రానికి రోజూ కనీసం 500 మందికి డోసులు కావాలని అడిగితే కేవలం 300 మాత్రమే పంపుతున్నారు.దీంతో రోజూ 200మంది వరకు తిరిగి వెళ్లిపోతున్నారు. దాదాపు అన్నిచోట్లా అదే పరిస్థితి ఉంది.కేంద్రాలకు ఏ రకం ఎన్ని డోసులు వస్తాయి, ఎంత మందికి ఇవ్వొచ్చు అనే సమాచారం మెడికల్ ఆఫీసర్లకు ముందుగా అందడం లేదు. దీంతో అక్కడి సిబ్బంది అందరికీ ఇవ్వలేక,సర్దిచెప్పలేకసతమతమవుతున్నారు.

ఉదయం 7 నుంచే...

టీకాల కోసం ఉదయం 7 గంటలకే వ్యాక్సిన్ కేంద్రాల వద్ద క్యూలు కడుతున్నారు. గంటల కొద్దీ క్యూలో ఉన్నా అందరికీ టీకాలు దొరకడం లేదు. దీంతో జనం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జలవిహార్ వద్దకు శుక్రవారం భారీ సంఖ్యలో జనం టీకాలు వేసుకోవడానికి వచ్చారు. అందరికీ సరిపడా వ్యాక్సిన్ లేకపోవడంతో ఆందోళన చేశారు. కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు వచ్చి వారికి సర్దిచెప్పాల్సి వచ్చింది.మధ్యాహ్నానికే కేంద్రాలు క్లోజ్ మెజార్టీ వ్యాక్సిన్ కేంద్రాలు మధ్యాహ్నానికే బంద్ అవుతున్నాయి. ఉదయం 9 నుంచి 11 లోపు మాత్రమే టీకాలు వేస్తున్నారు. కొన్నిచోట్ల 3 గంటల వరకు ఇస్తున్నారు. గతంలో అన్ని యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీలలో వ్యాక్సిన్ వేసేవారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ఎక్కువగా టీకాలు వేస్తున్నారు. అందువల్ల కేంద్రాలలో రద్దీ ఎక్కువగా ఉంటోంది. ప్రస్తుతం కేవలం రెండో డోసు మాత్రమే ఇస్తున్నారు. ఎక్కడా మొదటి డోసు వేయడం లేదు. అది కూడా ఎక్కువగా కోవిషీల్డ్ వేస్తున్నారు. కోవాగ్జిన్ కొన్ని కేంద్రాల్లోనే లభిస్తోంది.

కొన్ని చోట్ల ఇదీ పరిస్థితి

-బాలానగర్,ఫతేనగర్,ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్లలో ఒక్క సెంటర్లోనే వ్యాక్సినేషన్ జరుగుతోంది. ఒక్కో కేంద్రంలో రోజుకు 150 నుంచి 200 మందికి మాత్రమే వ్యాక్సిన్ వేస్తున్నారు. దీంతో 30 నుంచి 70 మంది వెనుదిరుగుతున్నారు.

-కేపీహెచ్‌బీ 6వ ఫేజ్ స్పోర్ట్స్‌కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఉదయం 11 గంటలకే వ్యాక్సిన్ అయిపోతోంది. గేట్లు మూసివేస్తున్నారు.- హైదర్‌నగర్ డివిజన్ జలవాయు విహార్ కమ్యూనిటీ హాల్, ఆల్విన్ కాలనీ పీహెచ్‌సీలలో 200 డోసుల చొ జనం భారీగా వస్తుండడంతో అందరికీ టీకాలు అందుబాటులో ఉండడం లేదు.- షాపూర్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 100 నుంచి 150 మందికే వ్యాక్సిన్ ఇస్తున్నారు.

- రామంతాపూర్, హబ్సిగూడలలోని నాలుగు కేంద్రాలలో రోజూ రెండు వందల మందికి వ్యాక్సిన్ వేస్తున్నారు.

బతుకుదెరువుకు బాసట

సెలూన్లు, లాండ్రీషాపులకు ఉచిత విద్యుత్ ప్రతీ నెల 250 యూనిట్లు

నవ తరంగాలు ,హన్మకొండ

సెలూన్లు,లాండ్రీ షాపులు,దోబీఘాట్‌లకు ప్రతీనెల 250 యూనిట్ల వరకు ఉచితంగా కరెంట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఉచిత విద్యుత్ కోసం వరంగల్ అర్బన్ జిల్లాలో ఇప్పటి వరకు, సెలూన్లు, లాండ్రీ షాపుల నిర్వాహకుల నుంచి మొత్తం 1,329 దరఖాస్తులు అందాయి. వీటిలో సెలూన్లు నడుపుకుంటున్న నాయీబ్రాహ్మణుల నుంచి 762,లాండ్రీ షాపులు నిర్వహిస్తున్న రజకుల నుంచి 567 దరఖాస్తులు వచ్చాయి. అర్బన్ జిల్లాలో 11 దోబీఘాట్లు మంజూరు కాగా, ప్రస్తుతం రెండే నడుస్తున్నాయి. వీటి నుంచి కూడా దరఖాస్తులు దాఖలయ్యాయి.

ఎప్పుడైనా దరఖాస్తు

2021–22 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించగా, జూన్ 1 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం జూన్ 30 కటాఫ్ తేదీగా పెట్టినప్పటికీ, ఎప్పుడైనా దరఖాస్తులను దాఖలు చేయవచ్చని ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. అయితే జూన్ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకున్నవారికే ఏప్రిల్,మే,జూన్ నెలలకు సంబంధించినకరెంట్ బిల్లులనుప్రభుత్వం చెల్లిస్తుంది. ఆ తర్వాత దరఖాస్తులు చేసుకున్నవారికి వారు దరఖాస్తులు సమర్పించిన నెల నుంచి మాత్రమే కరెంట్ బిల్లు మాఫీ వర్తిస్తుందని అధికారులు తెలిపారు.

నాయీబ్రాహ్మణులు, రజకవృత్తిదారులు తమ దరఖాస్తులను హెచ్‌టిటిపీఎస్://టీఎస్‌వోబిఎంఎంఎస్.సీజీజీ.జీవోవి.ఇన్ అనేవెబ్‌సైట్‌లోసమర్పించాల్సిఉంటుంది. దరఖాస్తు చేసుకునేందుకు కావల్సిన పత్రాలు ఆధార్‌కార్డు వివరాలు, ఫోన్ నెంబర్, కుల ధ్రువీకరణ పత్రాలు, చిరునామా, విద్యుత్ కమర్షియల్ సంఖ్య, అద్దె గదిలో వ్యాపారం నిర్వహిస్తే రెంటల్ అగ్రిమెంట్, లబ్ధిదారుడి ఫొటో, విద్యుత్ బిల్లు,లాండ్రీ లేదా హెయిర్ సెలూన్ ఫొటో, లేబర్ లైనెన్సు లేదా ట్రేడ్ లైసెన్స్ పత్రాలను దరఖాస్తుతో పాటు సమర్పించాలి.

యూఎస్‌సీ తప్పనిసరి

దరఖాస్తుచేసే సమయంలో విద్యుత్ బిల్లుపై ఉన్న యూనిక్ సర్వీస్ కోడ్ (యూఎస్‌సీ) నమోదు చేయా లి. ఈ విషయం తెలియక చాలా మంది.. బిల్లులో ఉన్న సర్వీస్ నెంబర్‌ను నమోదు చేస్తున్నారు. దీనివల్ల పథకానికి అనర్హులయ్యే అవకాశముందని భావించిన ప్రభుత్వం.. ఎడిట్‌చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్నవారు మీ సేవా కేంద్రానికి వెళ్లి యూఎస్‌సీ నెంబర్‌ను చేర్చాలని అధికారులు సూచిస్తున్నారు. స్పందన లేకపోవడంతో కలెక్టరేట్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారే ఆయా దరఖాస్తులను యూఎస్‌సీ నెంబర్‌ను నమోదు చేస్తున్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి రజక, నాయీబ్రాహ్మణులు నిర్వహిస్తున్న సెలూన్లకు విద్యుత్ బిల్లులను వసూలు చేయొద్దని ప్రభుత్వం ఆయా జిల్లాల ట్రాన్స్‌కో ఎస్‌ఈలకు ఆదేశాలు జారీ చేసింది. దరఖాస్తు చేసుకున్నవారి ఈ మూడు నెలల సెలూన్, లాండ్రీల కరెంట్ బిల్లులు కూడా వారి పేర ప్రభుత్వం అప్పుడే చెల్లించేసింది.

మీటర్ల మార్పు

పలువురు దరఖాస్తుదారులు కేటగిరి–1 (గృహ) విద్యుత్ బిల్లులను జతపరుస్తున్నారు. వారి దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు.. తిరిగి వీటిని కొత్తమీటర్ల కింద పరిగణించి ఉచితంగానే మీటర్లను అందజేసేలా చర్యలు తీసుకుంటున్నారు. వీరందరికీ కేటగిరి–2 కింది కనెక్షన్లుగా పరిగణించి మీటర్లు ఇవ్వనున్నారు. సెలూన్లకు సంబంధించి 762 మంది దరఖాస్తుల్లో 576 మందివి పాత మీటర్లు కాగా, 186 మందివి కొత్తమీటర్లు. అలాగే లాండ్రీలకు సంబంధించి మీటర్లలో పాతవి 194కాగా, కొత్తవి 373. అద్దె గదుల్లో సెలూన్లు, లాండ్రీలు నడుపుకుంటున్నవారిలో కొందరు మీటర్లుమారిస్తేఇంటియజమాని ఎక్కడ ఒప్పుకోడో అని దరఖాస్తులు పెట్టుకోవడం లేదు. అటువంటి వారిని అధికారులు గుర్తించి వారికి అవగాహన కల్పించడం ద్వారా దరఖాస్తులు చేసుకునేలా చూస్తున్నారు. కాగా, బయట అద్దె గదుల్లో లాండ్రీలు నడుపుకునేవారి సంగతి సరే.. మరి అపార్ట్‌మెంట్లలో వాచ్‌మెన్లుగా ఉంటూ మరోపక్క అదనపు ఆదాయంకోసంఅపార్ట్‌మెంట్‌వాసులవే కాకుండా బయటివారి బట్టలను ఇస్త్రీ చేసేవారి పరిస్థితి ఏమిటీ? తమకు కూడా ఉచిత కరెంట్ పథకం వర్తింపజేయాలని వారు కోరుతున్నారు. ఇటువంటి వారు నగరంలో 500 నుంచి 600 మంది వరకు ఉంటారు. తమను కూడా ఉచిత విద్యుత్ పథకం పరిధిలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు కేంద్రం యత్నం

నవ తరంగాలు ,వరంగల్ :

రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. శనివారం ఎర్రబెల్లి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 1.30లక్షల ఉద్యోగాలు ఇచ్చారని, కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, ఏడేళ్లయినా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. కేంద్రం, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24గంటల కరెంట్ ఇస్తోందని తెలిపారు. రైతులకు రూ.50వేల వరకు రుణమాఫీ చేస్తున్నారని, మళ్లీ రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశాలు యాకర్‌రావు తెలిపారు.

బతికుండగానే చంపేశారు!

మెప్మా సిబ్బంది నిర్వాకంతో దివ్యాంగుడికి ఆగిన పింఛన్

నవ తరంగాలు ,జనగామ:

అతనో దివ్యాంగుడు. ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ. 3,016 పింఛన్ తీసుకుంటున్నాడు.అయితేగతఏప్రిల్‌నుంచి ఆయనకు పింఛన్ రావడం లేదు. దీంతో ఈనెల 4న మున్సిపల్ కార్యాలయానికి వచ్చి మెప్మా పీడీ హర్షవర్ధన్‌ను నిలదీశాడు. తన పేరును చనిపోయిన జాబితాలో చేర్చారని అధికారి చెప్పడంతో హతాశుడయ్యాడు.

జనగామ జిల్లా కేంద్రంలోని 25వ వార్డు కృష్ణాకళామందిర్ ఏరియాకు చెందిన దివ్యాంగుడు కానుగ బాల్‌నర్సయ్య సర్వే సమయంలో ఇంటి దగ్గర లేకపోవడంతో, మెప్మా సిబ్బంది డోర్‌లాక్ అని రాసుకుని, ఆ తరువాత విచారణ చేపట్టకుండానే ఆయన పేరును చనిపోయిన జాబితాలోకి ఎక్కించారు.

కాగా, ఈ విషయాన్ని బహిర్గతం చేయవద్దని బాల్‌నర్సయ్యను పీడీ హర్షవర్ధన్ కోరినట్టు తెలిసింది.దీనిపై పీడీ హర్షవర్ధన్‌ను వివరణ కోరగా, ఇంటింటి సర్వేలో డోర్‌లాక్ ఉండడంతోనేబాల్‌నర్సయ్యచనిపోయినట్లుగా తమ సిబ్బంది నమోదు చేసుకున్నారని చెప్పారు. ఆర్‌పీకి మెమో ఇచ్చి ఘటనపై విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

జయశంకర్ సారు యాదిలో..

నవ తరంగాలు ,వరంగల్

తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి దాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సారు జయంతిని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. హన్మకొండలోని ఏకశిల పార్కులో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నగర మేయర్ గుండు సుధారాణి, రూరల్, అర్బన్ జిల్లాల కలెక్టర్లు ఎం. హరిత, రాజీ వ్‌గాంధీ హన్మంతులు జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే, టీఎన్జీవోస్ యూనియన్‌ఆధ్వర్యంలోజేపీఎన్‌రోడ్డులోని సారు విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాంకిషన్, కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, హేమానాయక్ నివాళులర్పించారు. మధుసూదన్,టీఎన్జీవోస్అధ్యక్షుడురాంకిషన్ నివాళులర్పించారు.

పల్లి యంత్రం మీదపడి మృతి

దుగ్గొండి, ఆగస్టు6: తిమ్మంపేటలో పల్లి పట్టే యంత్రం మీద పడి మహిళ మృతిచెందగా,మరోఇద్దరుమహిళలకు తీవ్ర గాయాలైన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పీఎస్సై సీమఫర్వీన్ కథనం ప్రకారం. గ్రామానికి చెందిన సోడ లక్ష్మీ(47),మేక సుజాత,జెటబోయిన సుజాత, పద్మలు వేరుశనిగను వేరు చేయడానికి కూలి పనులకు వెళ్లారు. పనులు ముగించుకొని తిరిగి పల్లిపట్టేయంత్రం,ట్రాక్టర్‌పైనకూలీలు కుర్చోనివసుతన్నక్రమంలోప్రమాదవశాత్తు యంత్రం కూలీలపై పడడంతో లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందగా, మేకసుజాత,జెటబోయినసుజాతలకు బలమైన గాయాల య్యాయి. చికిత్స నిమిత్తం వారిని ఆస్పత్రికి తరలించారు. లక్ష్మీకి ఆమె భర్త రమేశ్ దినసరి కూలీగా పనిచేస్తు న్నాడు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. రమేశ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

పోడు పోరులో చంటిబిడ్డల తల్లులు జైలుపాలు

నవ తరంగాలు , ఖమ్మం:

అటవీ అధికారులపై దాడి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం ఎల్లన్ననగర్‌కు చెందిన పోడు భూముల సాగుదారుల అరెస్టు వ్యవహారం స్థానికంగా కలకలం రేపుతోంది. మొత్తం 23 మందిపై కేసు నమోదవగా వారిలో గురువారం 12మందిని,శుక్రవారం మరో 9 మందిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. నిందితుల్లో 18 మంది మహిళలే ఉండటం గమనార్హం. అయితే పోలీసులు అరెస్టు చేసిన వారిలో ముగ్గురుమహిళలకుఏడాదిలోపువయసున్న చంటిబిడ్డలు ఉండటం, వారిని సైతం పోలీసులు శుక్రవారం ఖమ్మం 3వ అదనపు మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరచి కోర్టు ఆదేశంతో 14 రోజుల రిమాండ్‌కు తరలించడంపై కుటుంబ సభ్యులు నిరసన తెలుపుతున్నారు. తమపై ఫారెస్ట్ అధికారులు కక్షపూరితంగా కేసులు పెడుతున్నారని మండిపడుతున్నారు. ఈ కేసులో ఆలకుంట రాణి ఏడాది వయసున్న తన కూతురితో గురువారం జైలుకెళ్లగా.. ఎత్తేరు కవిత 8 నెలల పాపతో, ఆలకుంట మౌనిక మూడు నెలల పాపతో శుక్రవారం జైలుకెళ్లింది.

అసలేం జరిగిందంటే. కొణిజర్ల మం డలంలోని గుబ్బగుర్తి రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్న సుమారు 20 హెక్టార్లలోని అటవీ భూమిలో ఎల్లన్ననగర్ వాసులు వేసిన పత్తి, కంది పంటలను తొలగించేందుకు ఇటీవల అటవీ అధికారులు రావడంతో స్థానిక మహిళలు వారినిఅడ్డుకున్నారు.ఈక్రమంలోతోపులాట జరిగింది.అనంతరంఫారెస్ట్‌ఉన్నతాధికారుల ఫిర్యాదుతో పోలీసులు అక్కడకు చేరుకొని పోడు సాగు దారులను వెళ్లగొట్టారు. ఈ ఘటనపై ఇరు వర్గాలు పరస్పరం కొణిజర్ల పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు.

అందరూ ఖండించాలి...

మహిళా రైతులపై అటవీ శాఖ రేంజర్ రాధిక కక్షగట్టి దాడులకు దిగుతోందని, తల్లీపిల్లలపై 307 హత్యాయత్నం కేసు పెట్టి జైలుకు పంపించిన వైనాన్ని అందరూ ఖండించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మహిళలపై దాడి చేసి, దూషించినందుకు రేంజర్ రాధికపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

పరకాల జిల్లాను ఏర్పాటు చేయాలి

నవ తరంగాలు ,పరకాల

పాత తాలూకా కేంద్రమైన పరకాలకు అన్యాయం చేస్తున్నారని పరకాల అమరవీరుల జిల్లా సాధన సమితి నాయకులు ఆరోపించారు. శుక్రవారం స్వర్ణకార సంఘం, బట్టల వర్తక సంఘం, గుమస్తాల సంఘం అఖిలపక్షంతో కలిసి పరకాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. భూపాలపల్లి రోడ్డులోని పోచమ్మగుడి వద్ద డప్పుచప్పుళ్ల నడుమ ర్యాలీ ప్రారంభమై అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్‌స్టేషన్ నుంచి బస్ డిపోవరకు సాగింది. అంబేద్కర్ సెంటర్ వద్ద గంటపాటు బైఠాయించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ తన సొంత ప్రయోజనాలకే తప్ప పరకాల ప్రాంత ప్రయోజనాలకు ఎమ్మెల్యే పనిచేయడం లేదని ఎండగట్టారు. మానహారం నిర్వహించారు. గంటపాటు లారీలు, బస్సులు, ద్విచక్రవాహనాలు, ఆటోల రాకపోకలు స్తంభించాయి. బస్టాండ్ వరకు డప్పుచప్పుళ్లకు నృత్యాలు చేస్తూ ర్యాలీనిర్వహించారు.బస్టాండ్‌కూడలిలో మరో గంటపాటు మానవహారంగా ఏర్పడ్డారు. దీంతో బస్‌స్టేషన్ నుంచి ఒక్క బస్సు కూడా బయటకు వెళ్లలేదు. కార్యక్రమంలో అఖిలపక్ష, వివిధ సంఘాల నాయకులు గుగ్గిల రాజు, రామన్న, శంకరాచారి, వేణు, వంగర కోటేశ్వర్, కన్నోజు శరత్, వినయ్, పిట్ట వీరస్వామి,సదానందం,శ్రీనివాస్,నవీన్, వీరేషం, రమేష్, సామల సదానందం, సత్యనారాయణ, కుమారస్వామి, శ్రీధర్, జనార్దన్‌రావు, రాజేందర్, రవీందర్‌రెడ్డి, రమాదేవి ఉన్నారు.

అనుమతులు లేకుండా ఉద్యమాలు చేయొద్దు: ఏసీపీ

పరకాలఅమరవీరులజిల్లాసాధనసమితి ఆధ్వర్యంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఉద్యమాలు చేయొద్దని పరకాల ఏసీపీ శివరామయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 30 పోలీసు యాక్ట్ అమలులో ఉందని పేర్కొన్నారు. ముందస్తు అనుమతులు లేకుండా నిరసనలు, రోడ్లపై బైటాయింపు, ప్రజా రవాణాకు ఆటంకం కలిగించినా శాంతి భద్రత పరిరక్షణ దుష్ట్యా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

పర్యాటకంపేర అంతరిక్షం కబ్జా

భూమి, ఆకాశం, అంతరిక్షం, సముద్రం, సమస్త విశ్వం.. కాదేదీ వ్యాపారానికి అనర్హం (శ్రీశ్రీకి క్షమాపణలతో). పెట్టుబడిదారీ వ్యవస్థ తాజా దశలో లాభాల పతనాన్ని నిలువరించడానికి ప్రపంచ పెట్టుబడిదారీ వర్గం నూతన అన్వేషణకు నడుంకట్టింది. ఇందులో భాగమే అంతరిక్ష పర్యాటక రంగం ఆవిష్కరణ. అమెజాన్ వ్యవస్థాపకుడు, ప్రపంచ శతకోటీశ్వరుడు అయిన జెఫ్ బెజోస్ రోదసియాత్ర దిగ్విజయంగా పూర్తిచేసుకున్నాడు. మన తెలుగమ్మాయి కూడా ఈ యాత్ర చేసివచ్చింది. ఆయన ఏదో వినోదం కోసం మాత్రమే చేసిన యాత్ర కాదిది. కాసుల వర్షం కురిపించే అంతరిక్ష పర్యాటక రంగానికి ఇది మొదటి అడుగు. వర్జిన్ గెలాక్టిక్ సంస్థ అధిపతి రిచర్డ్ బ్రాన్‌స్‌న్ అంతరిక్ష పర్యాటక రంగంలో రెండో పోటీదారుడు. ఆయన సంస్థ తొమ్మిది రోజుల ముందు అంతరిక్షయాత్రను నిర్వహించింది. మూడో పోటీదారుడు ఇలాన్ మస్క్ ఉన్నారు. ఈ ముగ్గురు సహస్ర శతకోటీశ్వరులు. అంతరిక్ష పర్యాటక రంగం అనే కొత్త వ్యాపారాన్ని ఆవిష్కరించి దానిద్వారా కోట్లు సంపాదించుకోవాలనే పోటీలో ఉన్నారు.

చాలా ఖరీదైన అంతరిక్ష పర్యాటక రంగం, పైకి సాఫీగా కనిపించినా లోతైన పరిశీలన చేస్తే వ్యాపార శక్తులు దీని వెనుక ఉన్నట్టు అర్థం అవుతుంది. ఇప్పటి వరకు ఆయా దేశ ప్రభుత్వాల స్థాయిలో శాస్త్రసాంకేతిక ప్రయోజనాలు, పర్యావరణ పరిశోధనలకే పరిమితమైన అంతరిక్ష ప్రయాణాలు ఇప్పుడు పర్యాటక వ్యాపారంగా కొత్తరూపం తీసుకుంటున్నాయి. ఈ రంగానికి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధికి అమెరికా ప్రభుత్వమే పెట్టుబడులు పెట్టింది తప్ప ఈ శతకోటీశ్వరులు పెట్టింది ఏమీలేదు. రాకెట్ల శాస్త్ర పరిశోధన, రాకెట్ల తయారీ,

దానికి ముడిపడి ఉన్న మౌలిక వసతులు అన్నీ ''నాసా''నే ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసింది. ప్రభుత్వ నిధులంటే ప్రజల నుండి వసూలు చేసిన పన్నులు అనేది స్పష్టం. అంటే ప్రజలు కట్టిన పన్నులతో పోగుపడిన నిధుల నుండి ఇప్పుడు శతకోటీశ్వరులు లాభాలపంట పండించు కొంటున్నారు.

ఇక్కడ కొన్ని విషయాలు గమనించాలి. పెట్టుబడిదారీ వ్యవస్థకు 400 సంవత్సరాల చరిత్ర ఉన్నది. సోషలిజం 1917లోనే రష్యాలో ఏర్పడింది. అయితే సోషలిస్టు వ్యవస్థ ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిలో పెట్టుబడిదారీ విధానాన్ని తలదన్నింది. రెండో ప్రపంచ యుద్ధం అనుభవాల నేపథ్యంలో నాటి సోవియట్ రష్యా దేశీయ పరిజ్ఞానంతో తొలి అంతరిక్ష నౌకను ప్రయోగించింది. అటుతరువాత అమెరికా కూడా అంతరిక్ష ప్రయోగాలు జరిపింది. అయితే రాకెట్లను రష్యా నుండి అమెరికా దిగుమతి చేసుకునేది. అమెరికా రష్యాలు మాత్రమే అంతరిక్షంలో ప్రయోగించే రాకెట్లు కలిగిన కాలంలో కూడా రష్యా రాకెట్లే నాణ్యమైనవి, వాటిదే ప్రధాన పాత్ర.

ఇటీవలి కాలంలో అమెరికా కాంగ్రెసు క్రమంగా రష్యా రాకెట్ల వాడకాన్ని 2022తో ఆపివేయాలని నిర్ణయించింది. ఈ స్థితిలో బెజోస్, మస్క్‌లకు చెందిన బహుళజాతి గుత్త సంస్థలు అంతరిక్ష రంగంలో ప్రవేశించాయి. వారు తయారు చేసే రాకెట్లకు అమెరికా ప్రభుత్వం పెట్టుబడులు పెట్టి వారితో వ్యాపారం చేయిస్తున్నది. కాని వారే తమ డబ్బులు పెట్టి వ్యాపారం చేస్తున్నట్టు వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. వారు కొంత పెట్టుబడి మాత్రమే పెడుతున్నారు.

ఆ డబ్బులు వారి సంస్థలలో కార్మికులను శ్రమదోపిడీ చేసి సంపాదిస్తున్నవే అనేది మరువరాదు. అమెజాన్ అతి తక్కువ కనీస వేతనం చెల్లించే సంస్థ. తమ కార్మికులకు మూత్ర విరామం కూడా ఇవ్వకుండా తీవ్ర దోపిడీ చేసే సంస్థ అని ప్రపంచం మొత్తానికి తెలుసు. మాస్క్ విద్యుత్‌తో నడిచే కార్లు ఉత్పత్తి చేసే సంస్థ యజమాని. ఆయన కేవలం వాతావరణహితమైన విద్యుత్ వాహనాలు తయారు చేస్తున్నందున ప్రభుత్వం నుండి పెద్ద మొత్తంలో రాయితీలు అందుకుంటున్నాడు. ఆయన కంపెనీ పేరు 'టెస్‌లా'. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఆయనకు వచ్చిన లాభం అనేది ప్రభుత్వం ఇచ్చిన రాయితీలతోనే నిండి ఉన్నది. దీన్ని బట్టి చూస్తే అటు అమెజాన్, ఇటు టెస్‌లా యజమానులు తమ జేబుల నుండి పైసా పెట్టుబడి పెట్టలేదనేది స్పష్టం అవుతున్నది. మనం ఇప్పుడు కొత్త యుగంలోకి ప్రవేశించాము. దీని ప్రత్యేకత అంతరిక్ష యుగం. మరో మాటలో చెప్పాలంటే ఇది అంతరిక్ష కబ్జా యుగం.

అంతరిక్షం అనేది అందరిదీ. ఉమ్మడి ఆస్తిలాంటిది. దీనిని ఎలా వాడుకోవాలి అనేందుకు కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయి.

ఇప్పుడు అమెజాన్, టెస్‌లా వాటిని పక్కకుపెట్టి తమ స్వార్థం కోసం అంతరిక్షాన్ని కబ్జాచేసివాడుకుంటున్నాయి.

లక్షల డాలర్ల టికెట్ పెట్టి అంతరిక్ష పర్యాటక వ్యాపారాన్ని ప్రారంభించారు. ఇప్పటికే 600మంది టికెట్లు అడ్వాన్‌గా తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక వారికి కాసుల వర్షం కురవనుంది. ప్రకృతిలో లభ్యం అయ్యే ఖనిజ సంపద తమకు ఉచితంగా లభించిన బహుమతి అని పెట్టుబడిదారులు భావిస్తారని మార్క్స్ చెప్పిన మాటలు ఇప్పుడు అక్షర సత్యం అని రుజువు అవుతున్నది.

ఈ నాలుగువందల సంవత్సరాలలో పెట్టుబడిదారీ వ్యవస్థ భూగర్భంలోని ఖనిజ సంపదను, సముద్రంలోని ఖనిజసంపదను కొల్లగొట్టి లాభాలు సంపాదించుకుని పర్యావరణాన్ని సర్వనాశనం చేసింది. అంతరిక్ష యుగంలో పెట్టుబడిదారులు అంతరిక్షాన్ని

z కొల్లగొట్టడానికి దారులు వేస్తున్నారు. తాము నాశనం చేసిన భూమండలంను వదిలి, అంతరిక్షంలో నివాసం ఏర్పాటు చేసుకుని, దాన్ని కూడా నాశనం చేసే అవకాశం లేకపోలేదు. తస్మాత్ జాగ్రత్త!

కేబుల్ చందాదారుల మీద భారం

రెండున్నరేండ్ల కిందటి టారిఫ్ విధానం కేబుల్ చందాదారుల మీద భారం మోపిందని ట్రాయ్ దిద్దుబాటుకు సిద్ధమైంది. నిరుడు జనవరి ఒకటిన రెండో టారిఫ్ ఆర్డర్ ప్రకటిస్తే బ్రాడ్‌కాస్టర్లు బొంబాయి హైకోర్టుకెళ్లారు. ఏడాదిన్నరకు జూన్ 30న తీర్పు వచ్చింది. దీని అమలుకు ఆగస్టు 12 వరకుగడువు ఉండగా సుప్రీంకోర్టు స్టే నిరాకరించింది. దీంతో తగ్గింపు ధరలు అమలుచేయాల్సిన తప్పనిసరి పరిస్థితి వచ్చింది. ఆ విధంగా కేబుల్, డీటీహెచ్ చందాదారులకు ఊరట లభించటానికి మార్గం సుగమమైంది.

ఇవి చందాదారులకు మేలుచేసేవే. కానీ కేబుల్ పరిశ్రమకు నష్టదాయకం. బ్రాడ్‌కాస్టర్లు చందాదారులకు రకరకాల బొకేలు అంటగడుతూ ఉంటే ఆ బొకేలోని చానల్స్ అన్నీ ఇవ్వటానికి ఎమ్మెస్వోలు ఇబ్బంది పడాల్సివచ్చేది. ఇంకోవైపు చందాదారులు ఆ బొకే తీసుకోవటం వల్ల వారికున్న 74 చానల్స్ అవకాశంలో వీటిని పోగొట్టుకోవటం వల్ల 100కు మించిపోయి, అదనపు ఫీజు కట్టాలి. ఇప్పుడు అలాంటి ఆదాయం రాదు. పైగా హెడ్ ఎండ్ సామర్థ్యాన్ని మరింత పెంచుకోవలసి వస్తుంది. ఇన్ని ఉచిత చానల్స్ ఇస్తే క్యారేజ్ ఫీజు తగ్గిపోతుంది. బొకేల కారణంగా చిన్న చానల్స్ కూడా ఇవ్వాల్సి రావటంతో క్యారేజ్ ఫీజు ఆదాయం తగ్గిందని బాధపడుతుంటే ఇప్పుడు ఉచిత చానల్స్ నుంచి క్యారేజ్ ఫీజు వసూలు చేసుకునే అవకాశం సన్నగిల్లింది. క్యారేజ్ ఫీజు కేవలం ఎమ్మెస్వోలు తీసుకుంటారు తప్ప కేబుల్ ఆపరేటర్లకు వాటా రాదు. నెట్‌వర్క్ కెపాసిటీ ఫీజులో మాత్రం ఎక్కువ వాటా కేబుల్ ఆపరేటర్లదే. అదనపు టీవీలకు నెట్‌వర్క్ కెపాసిటీ ఫీజు తగ్గించటం వల్ల ఆదాయం కోల్పోయేది కేబుల్ ఆపరేటర్లే. ఇళ్లలో రెండో టీవీ వల్ల లాభపడేది పే చానల్ వాళ్లే. వారి చందాలో మాత్రం తగ్గింపు లేదు. ఒక ఇంట్లో రెండు టీవీలుంటే అదే సభ్యులు కోరుకున్న కార్యక్రమాలు విడివిడిగా చూసే వీలుంది. అయినా చందా రెండింటికీ చెల్లించాల్సిందే. బ్రాడ్‌కాస్టర్ల వ్యాపారం పెరగటానికి కేబుల్‌రంగం మెడలు వంచారు.

ఇక బ్రాడ్ కాస్టర్ల విషయానికొస్తే, ధర నిర్ణయాధికారం చానల్ యాజమాన్యానికి ఉన్నా ఆ చానల్‌ను బొకేలో పెట్టి ఇవ్వాలంటే గరిష్ఠ చిల్లర ధర రూ.19కు మించకూడదని ట్రాయ్ స్పష్టంచేసింది. బొకేలో ఉన్న చానల్స్ మొత్తం ధరలో 15 శాతం మించి డిస్కౌంట్ ఇవ్వకూడదు. కానీ మద్రాస్ హైకోర్టు తీర్పు, సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కూడా ట్రాయ్ ఆడిస్కౌంట్‌ను అమలుచేయలేదు. మార్కెట్ శక్తులకు వదిలేస్తున్నట్టు చెప్పింది. మొత్తానికి బ్రాడ్‌కాస్టర్లు గరిష్ఠ ధర రూ.19ని వాడుకున్నారు. మొదటి టారిఫ్ ఆర్డర్‌కు ముందు 5, 6 రూపాయలున్న చానల్స్ కూడా ఒక్కసారిగా 19 వైపు చూశాయి. ఇష్టమొచ్చినట్టు బొకేలు తయారుచేశాయి. ఈ గందరగోళం మధ్య ఎంపిక ఎలా ఉంటే బాగుంటుందో చందాదారులకు అర్థం కాలేదు. అర్థమయ్యేట్టు చేయటానికి ట్రాయ్ గాని, పంపిణీ సంస్థలు గాని, బ్రాడ్‌కాస్టర్లు గాని ప్రయత్నించలేదు. పంపిణీ సంస్థలే వినియోగదారుడి స్వేచ్ఛను తమ చేతుల్లోకి తీసుకొని ట్రాయ్ చెప్పిన బెస్ట్ ఫిట్ ప్లాన్ అమలుచేశాయి. కొన్ని సందర్భాల్లో ఆ బొకేలు తమకు అనుకూలంగా ఉండేలా చూడాలని బ్రాడ్‌కాస్టర్లు తమ సిబ్బంది ద్వారా ఎమ్మెస్వోలకు రకరకాల ఆఫర్లిచ్చారు. వినియోగదారుని అమాయకత్వాన్ని ఇద్దరూ సొమ్ము చేసుకున్నారు.

ఉచిత చానల్స్ విషయంలోనూ ఎమ్మెస్వోలు తెలివి ఉపయోగించారు. ఉచిత చానల్స్‌లో స్థానిక చానల్స్ ఎక్కువగా చూపకుండా, చందాదారులు కోరుకుంటున్నారనటానికి ఆధారాలు లేకుండా చేశారు. ఏదైనా చానల్‌ను కనీసం 20 శాతం మంది కోరుకుంటే క్యారేజ్ ఫీజు వసూలుచేయకుండా చందాదారుకు అందించాలి. కానీ చందాదారు దరఖాస్తును నింపింది ఎమ్మెస్వో/ఆపరేటర్ కాబట్టి వీరు ఈ స్వేచ్ఛను హరించారు. తమ దగ్గర ఖాళీ లేదని, చందాదారులు కోరలేదని చెబుతూ కొన్ని చానల్స్ ఇవ్వకపోవటమో, ఇచ్చినా క్యారేజ్ ఫీజు వసూలు చేయటమో జరుగుతున్నది. మొత్తంగా చూసినప్పుడు చందాదారుల స్వేచ్ఛ బూటకం.

కొత్త టారిఫ్‌ను బ్రాడ్‌కాస్టర్లు వ్యతిరేకించటానికి కారణాలు.. 1. బొకేలో పెట్టాలనుకున్న చానల్ గరిష్ఠ చిల్లర ధర రూ.12కు మించకూడదు. ఇప్పటిదాకా ఇది రూ.19 ఉంది. దీనివల్ల బ్రాడ్‌కాస్టర్ల ఆదాయం 37 శాతం పడిపోతుంది. 2. బొకేలో పెట్టిన చానల్స్ మొత్తం ధరలు కలిపినా, బొకే ధరకు ఒకటిన్నర రెట్లు మించకూడదు. అంటే, ఇష్టమొచ్చినట్టు ధర పెంచి, బొకే ధర తక్కువగా నిర్ణయించి మొత్తం బొకే తీసుకునేట్టు చేయకూడదు. బొకేలో ఉన్న చానల్స్ అలా కార్టే సగటు ధరకు మూడు రెట్లు మించి ఆ బొకేలోని ఏ చానల్ ధర ఉండకూడదు. అయితే, ట్రాయ్ పెట్టిన ఈ నిబంధనను మాత్రం బొంబాయి హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో బ్రాడ్‌కాస్టర్లకు కొద్దిపాటి ఊరట లభించింది.

బొకేలో పెట్టకుండా ఎంత ధరైనా పెట్టుకునే అవకాశం బ్రాడ్‌కాస్టర్లకు ఉంది. కానీ, ఎక్కువమంది వాటి జోలికి వెళ్లకపోతే చానల్ అందుబాటు (రీచ్) పడిపోతుంది. రేటింగ్స్ తగ్గి ప్రకటనల ఆదాయం పడిపోతుంది. ఓటీటీ విజృంభిస్తున్న సమయంలో బ్రాడ్‌కాస్టర్లు ఈ సాహసం చేయలేరు. అందుకే ఇప్పుడు బ్రాడ్ కాస్టర్లకు ఇది కత్తిమీద సాములా మారి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, బ్రాడ్ కాస్టర్లు ఉద్దేశపూర్వకంగా ఒక ట్రక్కుకు సరిపడే డాక్యుమెంట్లు కోర్టుకు తీసుకురావటం పట్ల ఆగస్టు 6న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేయటం కొసమెరుపు. ఇప్పుడు 12 వ తేదీ నాటికి తప్పనిసరిగా కొత్త టారిఫ్ అమలు చేయాల్సి వస్తుంది. రాజీయే రాజమార్గం

తున్నాయి. కుటుంబాలు కూలిపోతున్నాయి. ఆలుమగలు విడిపోతున్నారు. పసిపిల్లలకు తల్లిదండ్రులు కరువవుతున్నారు. ఆస్తి తగాదాలు, భూమి, అద్దెలు, వ్యాపారాలు ఒక్కటేమిటి మానవ సంబంధాలన్నీ కక్షలు, కార్పణ్యాలతో కునారిల్లుతున్నాయి. కోర్టులు, పోలీసుస్టేషన్ల చుట్టూ ప్రజలు ప్రదక్షిణలు చేస్తున్నారు.

దేశవ్యాప్తంగా కోర్టుల్లో నాలుగున్నర కోట్లకు పైగా కేసులు తీర్పుల కోసం ఎదురుచూస్తున్నాయి. కోర్టుల మీద, పోలీసుస్టేషన్ల మీద ఒత్తిడి పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు, కోర్టులు, న్యాయవ్యవస్థ కలిసి తీసుకున్న సమిష్టి నిర్ణయమే ప్రత్యామ్నాయ వివాద పరిష్కార వ్యవస్థ. దీంట్లో భాగమే.. 'మధ్యవర్తిత్వంతో రాజీపడటం'. దీన్నే ఇటీవల మన దేశ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ నొక్కిచెప్పారు. ఈ మధ్యవర్తిత్వం ఏమిటి? ఎందుకు? ఎప్పుడు, ఎవరు? ఎలా? అన్న విషయాలు క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి.

ట్రాయ్ ఈ ఏడాది జారీచేసిన రెండో టారిఫ్ ఆర్డర్‌ను పరిశీలిస్తే రెండు భాగాలు కనపడతాయి. మొదటిది కేబుల్ రంగం. రెండోది బ్రాడ్ కాస్టింగ్ రంగం. చందాదారుల కోణంలో చూస్తే, ఉచిత చానల్స్ పరంగానూ, అదనపు టీవీ ఉన్నప్పుడూ ఈ ప్రయోజనాలు పొందవచ్చు. 1. అంతకుముందు నెట్‌వర్క్ కెపాసిటీ ఫీజు కింద చెల్లించే రూ.130లకు 100 చానల్స్ తీసుకునే వెసులుబాటు ఉండేది. ఇప్పుడు అదే మొత్తానికి 200 చానల్స్ తీసుకునే వీలుంది. 2. అంతకుముందు ప్రసారభారతి వారి 26 చానల్స్ కూడా 100లోనే కలిపి ఉండేవి. ఇప్పుడు వాటిని 200కు అదనంగా చేర్చారు. 3. రూ. 160 చెల్లిస్తే, 200+26 కు మించి కూడా అపరిమితంగా చానల్స్ ఎంచుకోవచ్చు. 4. ఒక ఇంట్లో ఒకటికి మించి టీవీలు ఉంటే మొదటి టీవీకి రూ.130 నెట్‌వర్క్ కెపాసిటీ ఫీజు, ఆపైన ఒక్కో టీవీకి రూ.52 వంతున కడితే సరిపోతుంది.

బండి మొగిలి
నవ తరంగాలు ఎడిటర్

మధ్యవర్తిత్వం అంటే ఏమిటి?

కక్షిదారులు కోర్టులో కేసు వేయకుండా సుశిక్షితులైన మూడో వ్యక్తి దగ్గరికి వెళ్లినప్పుడు సదరు వ్యక్తి సమస్యను క్షుణ్ణంగా విని, విశ్లేషించి కక్షిదారులను కూర్చోబెట్టి, వారిద్దరి మధ్య చర్చ ప్రారంభించి, కోర్టులకు వెళ్తే కలిగే కష్టనష్టాలను తెలియజేసి సమస్యను పరిష్కరించడమే మధ్యవర్తిత్వం. కోర్టులు, చట్టాలు, పోలీసులు లేని కాలంలో కూడా సమస్యలు ఉండేవి. గ్రామ, కుల పెద్దలు కక్షిదారుల మధ్య రాజీ కుదిరించేవారు. అలాంటివారిని సమాజం పెద్దమనుషులనీ, మధ్యవర్తులనీ గౌరవించేది.

పెండింగులో కోట్ల కేసులు: కోర్టుల్లో కేసులు పెరిగిపోతున్నాయి. ఈ మధ్య కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ చెప్పిన లెక్కల ప్రకారం ఢిల్లీ నుంచి జిల్లా, తాలూకా స్థాయి వరకు దాదాపు నాలుగున్నర కోట్ల కేసులు పెండింగులో ఉన్నాయి. రోజు లక్షలాది కేసులు వాటికి జమవుతున్నాయి. కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. ఎంత చిన్న కేసైనా నెలలు, ఏండ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. పైపెచ్చు లాయర్ల ఖర్చులు, కోర్టు ఫీజులు, తిరగడానికి పనులు వదులుకోవడం వల్ల నష్టాలు, ఫలితంగా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడం వింటూనే ఉన్నాం. ఇలాంటి సమయంలో మధ్యవర్తుల అవసరం ముం దుకొస్తున్నది. ఇరుపక్షాలను కూర్చోబెట్టి సమస్యను ఇద్దరికీ ఆమోదయోగ్యంగా పరిష్కారమయ్యేట్టు చేస్తుంది ఈ ప్రక్రియ. ఖర్చులు తగ్గిస్తుంది. సమయం వృథా కాదు. సంబంధాలు చెడిపోవు. ఇరు పక్షాలు సామరస్యంగా కలిసిమెలిసి ఉండటమో, సంతోషంగా విడిపోవటమో జరుగుతుంది. కనుక ప్రస్తుతం కోర్టు లు మధ్యవర్తిత్వాని zకి మొగ్గుచూపుతున్నాయి. కుటుం బ, వాణిజ్య కోర్టుల చట్టాలు రాజీపడటాన్ని సమర్థిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న లోక్ అదాలత్‌లు మధ్యవర్తిత్వ విధానంతో కేసుల పరిష్కారాన్ని నొక్కి చెప్తుతున్నాయి.

అనూరాధ మేరుగు
జెడ్.పి.హెచ్.ఎస్. వంచనగిరి
(మండలం) గీసుకోండ
8247379020

లక్ష్మీ పుష్కరిణికి ఆధ్యాత్మిక మెరుగులు

నవ తరంగాలు ,యాదాద్రి:

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణంలోభాగంగాఆలయంచుట్టూ నిర్మితమవుతున్న కట్టడాలు భక్తులకు ఆకట్టుకోవడంతో పాటు సౌకర్యవంతంగా ఉన్నాయి.భక్తులుపవిత్రస్నానమాచరించేందుకు యాదాద్రి కొండ కింద గండిచెరువు వద్ద నిర్మితమవుతున్నఅధునాతనలక్ష్మీపుష్కరిణి పనులు చివరి దశకు చేరుకున్నాయి. పుష్కరిణికి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వైటీడీఏ అధికారులు మెరుగులు దిద్దుతున్నారు. గుండంలోకి వెళ్లే దారిలో స్వాగత తోరణం అద్భుతంగా తీర్చిదిద్దగా, ఇరుపక్కలా మండపాలను నిర్మించి ఆంజనేయుడి, గరుడ విగ్రహాలను ప్రతిష్టించారు. ఆ పక్కనే నిర్మించిన భక్తుల విశ్రాంతి భవనాల గోడలకు ఐరావతాలను అద్భుతంగా నిర్మించారు.గుండంలో 2 మండపాలను నిర్మించారు. గుండం చుట్టూ భక్తులు వెళ్లేందుకు అనుగుణంగా స్టీల్ గ్రిల్స్‌ను ఏర్పాటు చేశారు. రెండు మండపాలను విభజిస్తూ స్టీల్ గ్రిల్స్, భక్తులు స్నానానికి వెళ్లేందుకు, తిరిగి వచ్చేందుకు ప్రత్యేకంగా గ్రిల్స్‌ను బిగించారు. స్నానమాచరించిన అనంతరం బట్టలు మార్చుకునేందుకు మహిళలు, పురుషులకు ప్రత్యేకమైన డ్రెస్సింగ్ రూంలు, టాయిలెట్లను నిర్మిస్తున్నారు. ఏకకాలంలో సుమారు 1500 మంది భక్తులు స్నానమాచరించే విధంగా రూ. 11.55 కోట్లతో 2.47 ఎకరాలలో పుష్కరిణిని నిర్మిస్తున్నారు. భవనాన్ని 59 మీటర్ల వెడల్పు, 66 మీటర్ల పొడవుతో నిర్మించారు. 43 మీటర్ల పొడవు, 16.50 మీటర్ల వెడల్పు, 4 ఫీట్ల ఎత్తులో గుండం నిర్మిస్తున్నారు. 15 లక్షల నీటిని నిల్వ సామర్థ్యంతో నిర్మాణాలు పనులు తుది దశకు చేరుకున్నాయి. కాళేశ్వరం 16 ప్యాకేజీలో భాగంగా బస్వాపూర్‌లో నిర్మిస్తున్న నృసింహస్వామి జలాశయం నుంచి గండిచెరువుకు గోదావరి జలాలను తీసుకురానున్నారు. అక్కడి నుంచి నేరుగా లక్ష్మీపుష్కరిణికి గోదావరి జలాలు విడుదల చేసేందుకు కావాల్సిన పనులు జరుగుతున్నాయి.

కేసీఆర్‌ను గద్దె దించాలి

ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

నవ తరంగాలు ,నల్లగొండ

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను 2023 సంవత్సరంలో గద్దె దించేందుకు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో 59 ఉప కులాల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఎస్సీల సమగ్రాభివృద్ధి సాధన సదస్సులో ఆయన మాట్లాడారు. ఏడు సంవత్సరాల నుంచి సీఎం కేసీఆర్ అనేక విధాలుగా దళితులను మోసం చేస్తున్నాడని అన్నారు. హుజూరాబాద్ ఉప ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని మరోసారి దళితులను మోసం చేసేందుకు కుట్రలు పన్ను తున్నారని అన్నారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే రాష్ట్ర వ్యాప్తంగా దళితబంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో 82శాతం దళితులకు భూమి లేదన్నారు. ఏడు సంవత్సరాల్లో ఆరు వేల దళిత కుటుంబాల నుంచి రైతువేదికలు, పల్లె ప్రకృతి, వైకుంటధామాల పేరిట 70వేల దళిత కుటుంబాల భూములను లాక్కున్నార న్నారు.

ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా అధ్యక్షులు బొనగిరి విజయ్, గోలి సైదులు, బకరం శ్రీనివాస్, కందుకూరి సోమయ్య, రావుల శ్రీనివాస్, రుద్రం శ్రీనివాస్, గాదె రమేష్, శ్రీనివాస్, నగేష్, జానకిరామయ్య, సోమన్న, జహంగీర్ పాల్గొన్నారు.

టీటీఐతో రోడ్డు ప్రమాదాల నివారణకు అవకాశం

నల్లగొండ క్రైం, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌తో ప్రమాదాలు తగ్గుతాయనిఎస్పీరంగనాథ్అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌ను ఆయన పరిశీలించి సమీక్షచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ టీటీఐ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకుఅవకాశంఉంటుందన్నారు. త్వరలో టీటీఐ కేంద్రాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రమాదాల నివారణ చర్యతోపాటు మద్యం సేవిం చి వాహనం నడిపే వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు.చిన్నారులు,పాఠశాల, కళాశాలల స్థాయి విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నర్మద, ట్రాఫిక్ సీఐ దుబ్బ అనిల్‌కుమార్, టూటౌన్ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్ఐ నర్సింహాచారి పాల్గొన్నారు.

రైతు వేదికలు కర్షక దేవాలయాలు

నవ తరంగాలు ,నల్లగొండ :

రైతు వేదికలు కర్షక దేవాలయాలుగా బాసిల్లుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. రైతు వేదికల నిర్మాణాల ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావొచ్చని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు చోట్ల రైతు వేదికల ప్రారంభంతో పాటు వేములపల్లి మండల కేంద్రంలో రూ.3కోట్ల 50 లక్షల నిధులతోనిర్మించనున్నకేజీబీవీభవనానికి శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ లతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం అంటేనే 2014కుముందుఆతర్వాతఅనేఅంశాన్ని గమనంలోకి తీసుకోవాలని సూచించారు. నీళ్లు,పెట్టుబడి,ధరనిర్ణయించేఅధికారమే వ్యవసాయానికి నిర్వచనంగా ఆయన అభివర్ణించారు. యావత్ భారత దేశంలో పై మూడు ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అమలులోకి వచ్చాయి అన్నారు. అత్యధికంగా బోర్ బావుల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నది కూడా ఉమ్మడి నల్లగొండజిల్లాలోనేఅనిఆయనతెలిపారు. వీటన్నింటిపై సంపూర్ణ అవగాహన ఉన్నందునే ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత నిరంతర విద్యుత్ అందిస్తున్నారని ఆయన కొనియాడారు. యావత్ భారతదేశంలో ఎక్కడ కూడా వ్యవసాయ రంగానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ అందిస్తున్న దాఖలాలు లేవన్నారు. దేశాన్ని పాలిస్తున్న ప్రధాని సొంత రాష్ట్రంలో కూడా మోటర్లకుమీటర్లుబిగించినెలవారీవిద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్నారని ఆయన ఎద్దేవాచేశారు.

ఫ్లోరైడ్ మహమ్మారి మాయం

2014 కు ముందు ఉమ్మడి నల్లగొండ జిల్లాను ఫ్లోరిన్ మహమ్మారి పట్టి పీడించేదని అది ఇప్పుడు మటుమాయం అయిందనిమంత్రినిరంజన్‌రెడ్డితెలిపారు. ఇది నేను చెబుతున్న విషయం కాదని కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఏజెన్సీలతో పాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ విషయం మీద చర్చ పెట్టి విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని అనుకున్న ఆయనకు మొదట గుర్తుకు వచ్చేది ఉమ్మడి నల్లగొండ జిల్లా మాత్రమేనని ఆయన చెప్పారు. అందులో భాగంగానే ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎదుర్కొంటున్న ఫ్లోరోసిస్ నుంచి విముక్తి చెయ్యడానికి గాను మిషన్ భగీరథ కార్యక్రమానికి అంకురార్పణ చేపట్టారని అన్నారు. అత్యధికంగా బోర్ బావుల మీద చేస్తున్న జిల్లాగా నల్లగొండ ను గుర్తించిన మీదటనేవ్యవసాయరంగానికి 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా ను మొదలు పెట్టిన విషయాన్ని విస్మరించరాదన్నారు.

పండుగలా వ్యవసాయం

ఉమ్మడి జిల్లాలో ప్రజల జీవనాధారం వ్యవసాయం అని అటువంటి వ్యవసాయం ఇప్పుడు పండుగగా మారింది అంటే ఆ ఘనత ముమ్మాటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే నన్నారు. రైతులను సంఘటితం చేయడంతో పాటు తాము పండించిన పంటకు తామే ధర నిర్ణయించుకునే అధికారం రైతులకు ఉండాలన్న సంకల్పంతో రైతు వేదికల నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బంధు, రైతు బీమా పథకాలు ద్వారా స్వరాష్ట్రంలోని రైతులు కాలర్ ఎగురవేసుకొని దర్జాగా జీవిస్తున్నారని అన్నారు. ఈ రెండు పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు పూర్తిగా ఆగిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సంక్షేమం కోసం రైతు వేదికల

నీటి సంపులో పడి బాలుడి మృతి

రామన్నపేట, సంపులో పడి బాలుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సచిన్, లక్ష్మి దంపతులు జీవనోపాధి కోసం మండలంలోని తుమ్మలగూడేనికి నాలుగేళ్ల క్రితం వలస వచ్చి అద్దె ఇంట్లో ఉంటూ బండిపై చాట్ బాండార్ నిర్వహిస్తూ జీవిస్తున్నారు. ఈ దంపతుల కుమారుడు అన్షు(3) కనిపించలేదు.ఇంటిఆవరణలోని సంపులోపడ్డాడు. కొన ఊపిరితో ఉన్న బాలుడికి బయటికి తీసి ఆటోలో రామన్నపేట ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.

తిమ్మాపురంలో 15 గొర్రెల చోరీ

ఆత్మకూరు(ఎం)మండంలోని తిమ్మాపురంలో గొర్రెలను దొంగలు చోరీ చేశారు. ఏఎస్ఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకా రం.. గ్రామానికి చెం దినకొసన నర్సయ్య తన చావిడిలో గురువారం రాత్రి గొర్రెలను కట్టివేశాడు. శుక్రవారంగుర్తుతెలియని వ్యక్తులు వాహనాన్ని దూరంగా నిలిపి 15 గొర్రెలను అపహరించారు. ఈ గొర్రెల విలువ రూ.1లక్ష ఉంటు ందనిబాధితుడు తెలిపాడు.

రాజకీయ సంకల్ప సభ

బీఎస్పీలోచేరనున్నఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్ నల్లగొండ:మాజీఐపీఎస్‌అధికారిఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఈ నెల 8న నల్లగొండలో రాజకీయసంకల్పసభనిర్వహించనున్నారు. అదే రోజు బహుజన సమాజ్ పార్టీలో చేరుతున్నారని సమాచారం. ఈ సందర్భంగా లక్ష మందితో బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి పూదరి సైదులుఏర్పాట్లుపర్యవేక్షిస్తున్నారు.సభకు ముఖ్యఅతిథిగా బీఎస్పీ నేషనల్ కో–ఆర్డినేటర్, ఎంపీ రాంజీ గౌతమ్ హాజరుకానున్నారు. బహిరంగ సభకు ఎటువంటి వాహనాలు ఏర్పాటు

చేయట్లేదని,ప్రవీణ్‌కుమార్అభిమానులు, స్వేరో కార్యకర్తలు స్వచ్ఛందం గా వస్తారని సైదులు తెలిపారు. కరోనా నిబంధనలు పాటిస్తూ సభను నిర్వహిస్తామని చెప్పారు.

ప్రియురాలిమరణాన్ని తట్టుకోలేక..

సూర్యాపేట:జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. హుజూర్‌నగర్‌మండలం బూరుగడ్డలో ప్రేమికుల జంట బలవన్మరణానికి పాల్పడింది. ముందుగా మౌనిక అనే యువతిగురువారం పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకోగా..ప్రియురాలు మరణం తట్టుకోలేక మనస్తాపంతో ప్రియుడు పవన్ కూడా పురుగుల మందు తాగి శుక్రవారంఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

రెండు రోజుల వ్యధిలో ప్రేమికులిద్దరూ ప్రాణాలు వదలడంతో హుజూర్ నగర్‌లో విషాద చాయలు అలుముకున్నాయి.ఇదిలా ఉండగా పురుగుల మందు సేవిస్తూ ప్రియుడు పవన్ తీసుకున్న సెల్ఫీ వీడియో ప్రస్తుతంసోషల్ మీడియాలో వైరలవుతోంది.

వినూత్నంగా పంటల సర్వే

నవ తరంగాలు ,సూర్యాపేట

ఈ ఏడాది వానకాలం సాగు చేసిన పంటల వివరాలను వినూత్నంగా నమోదు చేసేందుకు జిల్లా వ్యవసాయాధికారులు రంగం సిద్ధం చేశారు. భూ సర్వే నంబర్ల ఆధారంగా సా గు వివరాలు నమోదు చేయనున్నారు. అందుకు రెండు నెలల క్రితం జిల్లా నుంచిఐదుగురువ్యవసాయాధికారులుఏపీరాష్ట్రంలో అధ్యయ నం చేసివచ్చారు. స్థానికంగా దీని అమలుకు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే ఏపీ రాష్ట్రంలో అనుసరిస్తున్న క్రాప్ బుకింగ్ విధానంపై వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్‌కు నివేదిక సైతం అందజేశా రు.ఏవిధానం అమలుచేయాలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉంది. సర్వే నంబర్ ఆధారంగా పంటల వివరాలు నమోదుచే స్తే కచ్చితమైన విస్తీర్ణంతోపాటు, దిగుబడి అంచనా సులువు అవుతుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. అదేవిధంగా దిగుబడుల విక్రయంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఉందని అంటున్నారు.

వచ్చేనెల 30వరకు గడువు

పంటల నమోదును సెప్టెంబరు 30వ తేదీలోగా వ్యవసాయాధికారు లు పూర్తిచేయాల్సి ఉంది. సర్వే నంబర్ ఆధారంగా వివరాలు నమోదుచేయాల్సి వస్తే ఈ గడువు సరిపోదని వ్యవసాయ విస్తరణాధికారులు అంటున్నారు. ఒక్కో విస్తరణాధికారుల పరిధి 5వేల ఎకరాల నుంచి 10వేల ఎకరాల వరకు ఉంది. గతంలో పట్టాదారు పాస్‌పుస్తకం ఆధారంగా పంటల నమోదు చేసేవారు. ఒక రైతుకు పలు ప్రాంతాల్లో భూ మి ఉంటే, ఒక చోట సాగు చేసిన పంటల వివరాలనే



ఏఈవోలు నమో దు చేసేవారు. కొత్త విధానంలో ఏఈవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే నంబర్ ఆధారంగా సాగు వివరాలు నమోదుచేయాల్సి ఉంటుంది. దీంతో రోజుకు ఒక గ్రామంలో 10మంది రైతుల వివరాలే నమోదు చేయగలుగుతామని ఏఈవోలు అంటున్నారు. ఒక రైతు సర్వేనంబర్లలో ని పూర్తి వివరాలు నమోదు చేశాక మరో రైతు వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. దీంతో సుమారు ఐదు నుంచి ఆరు నెలల సమ యం పడుతుందనిఏఈవోలుఆందోళనవ్యక్తంచేస్తున్నారు.

పంట లెక్కలు పక్కాగా తేల్చేందుకు

ఏటా జిల్లాలో సాగయ్యే పంటల వివరాలు సాగుచేస్తున్నారు. సాగు విస్తీర్ణం, దిగుబడి వివరాలు పక్కాగా తెలుసుకునేందుకు నూతన విధా నం ఉపయోగపడుతుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.కాగా,జిల్లాలో వానకాలంసీజన్‌లో ఇప్పటి వరకు వరి 12,418ఎకరాలు, కంది 3,315, పెసర 4,428, వేరుశనగ 399, పత్తి 58,064 ఎకరాల్లో సా గయ్యాయి. ఆగస్టు చివరి మాసం వరకు వరి నాట్లు వేసుకునే అవకాశం ఉంది. దీంతో వరి విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది.

సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది : డి.రామారావు నాయక్, జిల్లా వ్యవసాయాధికారి

క్రాప్ బుకింగ్ విధానాన్ని అధ్యయనం చేసేందుకు ఇటీవలఏపీరాష్ట్రానికిఒకబృందంవెళ్లింది.పట్టాదారు పాస్‌పుస్తకం కంటే భూ సర్వేనంబర్ల ఆధారంగా పంటల నమోదుచేస్తే కలిగే ప్రయోజనాలను ఈ బృందం అధ్యయనం చేసింది. వివరాలను వ్యవసాయశాఖ రాష్ట్ర కమిషనర్‌కు నివేదిక రూపంలో

ఇన్నోవేషన్ అంబాసిడర్స్ అంటే ఎవరు?

ఇటీవల అమెరికా మూడు దేశాలతో కలిపి మరో క్వాడ్ కూటమిని ఏర్పాటు చేసింది. అందులో భాగం కాని దేశం? (డి)
ఎ) ఆఫ్ఘనిస్థాన్ బి) పాకిస్థాన్
సి) ఉజ్బెకిస్థాన్ డి) సౌదీ అరేబియా
వివరణ: పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌లతో కలిసి అమెరికా మరో క్వాడ్ కూటమిని ఏర్పాటు చేసింది. ఇప్పటికే భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాలతో కలిసి ఒక కూటమి ఉంది. హిందూ మహాసముద్రంలో చైనా ఆధిపత్యాన్ని అడ్డుకోవడానికి ఈ కూటమి యత్నిస్తుంది. అలాగే చైనా తలపెట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్‌ను దీటుగా ఎదుర్కోవడానికి మరో కూటమిని ఏర్పాటు చేసినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.
ఇన్నోవేషన్ అంబాసిడర్స్ అంటే ఎవరు? (బి)
ఎ) ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న భారత క్రీడాకారులు
బి) సృజనాత్మకత బోధనలో శిక్షణ పొందనున్న ఉపాధ్యాయులు
సి) కరోనా జాగ్రత్తలు చెబుతున్న క్రీడా స్టార్‌లు
డి) ఎవరూకాదు
వివరణ: సృజనాత్మకత, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, డిజైన్ ఆలోచన తదితర అంశాల్లో 50,000 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి స్కూల్ ఇన్నోవేషన్ అంబాసిడర్ ట్రెయినింగ్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. ఇందులో శిక్షణ పొందే ఉపాధ్యాయులను ఇన్నోవేషన్ అంబాసిడర్స్ లేదా సృజనాత్మకత రాయబారులు అంటారు. విద్యా మంత్రిత్వ శాఖలోని ఇన్నోవేషన్ సెల్, సీబీఎస్ఈ, ఏఐసీటీఈ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా దీనిని ప్రారంభించాయి. గిరిజన ప్రాంత విద్యార్థులకు సృజనాత్మకత, ఆలోచన పెరిగేలా బోధన ఇందులో ఉంటుంది.
భారత శిక్షాస్మృతిలోని 124–ఎ సెక్షన్ దేనికి సంబంధించింది? (సి)
ఎ) కారుణ్య మరణాలకు సంబంధించిన చట్టం
బి) సుప్రీంకోర్ట్ జారీచేసే వివిధ రిట్లకు సంబంధించిన సెక్షన్
సి) రాజద్రోహాన్ని ప్రస్తావించిన సెక్షన్
డి) న్యాయ వ్యవస్థ క్రియాశీలతను ప్రస్తావించిన సెక్షన్
వివరణ: భారత శిక్షాస్మృతిలోని 124–ఎ సెక్షన్ రాజద్రోహాన్ని ప్రస్తావిస్తుంది. మాటల ద్వారా లేదా రాతల ద్వారా లేక సంకేతాల ద్వారా లేదా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎవరైనా చట్టబద్ధంగా ఎన్నికయిన ప్రభుత్వంపై అసంతృప్తిని పోగుచేసినా, రెచ్చగొట్టినా, ధిక్కరించినా, శతృత్వ భావన కలిగించినా లేక అందుకు ప్రయత్నించినా అది రాజద్రోహంగా చెబుతుంది. అయితే స్వాతంత్ర్య ఉద్యమాన్ని అణచివేయడానికి బ్రిటిష్ పాలకులు తెచ్చిన రాజద్రోహ చట్టం అవసరం ఇంకా ఏముందని ఇటీవల సుప్రీంకోర్ట్ ప్రశ్నించింది. జస్టిస్ రోహిణి నేతృత్వంలోని కమిషన్ గడువును ఇటీవల పొడిగించారు. ఇది దేనికి సంబంధించింది? (బి)
ఎ) భావ ప్రకటన స్వేచ్ఛా పరిశీలన
బి) ఓబీసీల వర్గీకరణ
సి) అగ్రవర్ణాల పేదలకు రిజర్వేషన్ కల్పించడం
డి) మత మార్పిడులకు సంబంధించింది
వివరణ: వెనుకబడిన తరగతుల వర్గీకరణకు సంబంధించి రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం ఏర్పాటు చేసిన కమిటీ కాలపరిమితిని కేంద్ర క్యాబినెట్ పొడిగించింది. ఈ కమిటీకి జస్టిస్ రోహిణి నేతృత్వం వహిస్తున్నారు. ఓబీసీల వర్గీకరణను 2015లో నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ప్రతిపాదించింది. తర్వాత 2017 అక్టోబర్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆర్టికల్ 340 ప్రకారం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేశారు.
కిసాన్ సారథి ఇటీవల వార్తల్లో నిలిచింది. దీనివల్ల రైతులకు ఉపయోగం ఏంటి? (ఎ)
ఎ) రైతులకు సాంకేతిక సాయం
బి) కొత్త వ్యవసాయ చట్టాల నుంచి రైతులకు విముక్తి
సి) రైతులకు కల్పించే బీమా సౌకర్యం
డి) విజ్ఞానం కోసం వివిధ దేశాలకు రైతుల పర్యటన
వివరణ: రైతులకు సరైన సమయంలో సరైన సమాచారాన్ని ఇచ్చేందుకు కిసాన్ సారథి అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించారు. దీనిని వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖతో పాటు ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలు కలిసి సంయుక్తంగా అందుబాటులోకి తెచ్చాయి. సుదూర ప్రాంతాల్లో ఉన్న రైతులు కూడా సాంకేతిక సాయాన్ని అందుకోవచ్చు. కృషి విజ్ఞాన్ కేంద్రాల్లో ఉన్న శాస్త్రవేత్తలతో రైతులు వ్యక్తిగతంగా సంభాషించి సలహాలు తీసుకోవచ్చు.
దేశంలో తొలి రేషన్ ఏటీఎం ఏ రాష్ట్రంలో ప్రారంభించారు? (సి)
ఎ) పంజాబ్ బి) కేరళ
సి) హర్యానా డి) సిక్కిం
వివరణ: దేశంలోనే తొలి రేషన్ ఏటీఎం హర్యానాలో గురుగ్రామ్‌లోని ఫరూక్‌నగర్‌లో ఏర్పాటు చేశారు. ఈ ఏటీఎం నుంచి 5–7 నిమిషాల్లో 70 కేజీల బియ్యం, గోధుమలు, చిరుధాన్యాలు విడుదలవుతాయి. బయోమెట్రిక్ వ్యవస్థ ఆధారంగా పనిచేస్తుంది. టచ్‌స్క్రీన్ ద్వారా లబ్ధిదారుడు ఆధార్ లేదా రేషన్ ఖాతా నంబరును పొందుపరచాలి. బయోమెట్రిక్ ధ్రువీకరణ జరగగానే, వారికి ఎంత ధాన్యం లభిస్తుందో లెక్కించి సంచుల్లో నింపేస్తుంది. వీటి ఏర్పాటుతో రేషన్ దుకాణాల్లో తూనికలు, కొలతల అక్రమాలకు తెరపడుతుంది.
గంటకు ఆరు వందల కిలోమీటర్ల వేగంతో వెళ్లే రైళ్లను ఇటీవల ఏ దేశంలో విజయవంతంగా ప్రయోగించారు? (డి)
ఎ) జపాన్ బి) సింగపూర్
సి) దక్షిణ కొరియా డి) చైనా

అయస్కాంత-వాయుస్తంభన

ప్రొటోటైప్ రైలుగా దీనిని చెప్తారు. గతేడాది జూన్‌లో ప్రయోగ పరీక్షలు విజయవంతమయ్యాయి. ఇందులో పది బోగీలు ఉంటాయి. ఒక్కో దానిలో 100 మంది ప్రయాణించవచ్చు.
యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితా నుంచి లివర్‌పూల్ అనే నగరాన్ని తొలగించడానికి కారణం? (బి)
ఎ) యునెస్కో నుంచి బ్రిటిష్ నిష్క్రమించడం
బి) లివర్‌పూల్ చుట్టూ అతిగా జరుగుతున్న అభివృద్ధి సి) ఈ నగరానికి గత చరిత్ర ఆనవాళ్లు లేకపోవడం
డి) ఏదీకాదు
వివరణ: ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితా నుంచి లివర్‌పూల్‌ను తొలగించారు. ఈ మేరకు యునెస్కో నిర్ణయం తీసుకుంది. ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ఉండే యునెస్కో ఫ్రాన్స్ రాజధాని పారిస్ కేంద్రంగా పనిచేస్తుంది. లివర్‌పూల్‌ను ఈ జాబితా నుంచి తొలగించడానికి కారణం ఆ నగరం చుట్టూ అతిగా జరుగుతున్న అభివృద్ధి. ఆకాశ హర్మ్యాలతో సహా కొత్తగా భారీ ఫుట్‌బాల్ స్టేడియం నిర్మాణానికి ప్రణాళికలు కూడా రూపొందిస్తున్నారు.

ఈఎస్ఐసీలో 237 పోస్టులు

హైదరాబాద్ సనత్‌నగర్‌లోని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
మొత్తం ఖాళీలు :237
పోస్టులు :ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, సూపర్ స్పెషలిస్ట్, సీనియర్ రెసిడెంట్, జూనియర్ రెసిడెంట్, ట్యూటర్
అర్హతలు, ఎంపిక తదితరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
దరఖాస్తు :ఆన్‌లైన్‌లో
చివరితేదీ :ఆగస్టు 20 (సాయంత్రం 6 గంటల వరకు)
వెబ్‌సైట్ : www.esic.nic.in

మారిటైం యూనివర్సిటీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

చెన్నై : ఇండియన్ మారిటైం యూనివర్సిటీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ కింది ప్రోగ్రామ్‌స్‌లో ప్రవేశాల కోసం ప్రకటనను విడుదల చేశారు. బీటెక్ (మెరైన్ ఇంజినీరింగ్), బీటెక్ (నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషియన్ ఇంజినీరింగ్), బీఎస్సీ నాటికల్ సైన్స్, బీబీఏ (లాజిస్టిక్, రిటైలింగ్ అండ్ ఈకామర్స్), డీఎన్ఎస్, ఎంబీఏ (పోర్ట్&షిప్పింగ్ మేనేజ్‌మెంట్), ఎంటెక్ (నేవల్ ఇంజినీరింగ్) తదితర కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్: www.imu.edu.in ను చూడవచ్చు.

సీమెట్‌లో తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీ

హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఫర్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ (సీమెట్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
పోస్టులు :టెక్నికల్ అసిస్టెంట్
మొత్తం ఖాళీలు :2
అర్హతలు :కెమికల్ ఇంజినీరింగ్ లేదా మెటలర్జీ/ఎలక్ట్రికల్ లేదా ఎలక్ట్రానిక్స్‌లో డిప్లొమా ఉత్తీర్ణత
జీతం నెలకు రూ.22,320/- (కన్సాలిడేటెడ్)
దరఖాస్తు :వెబ్‌సైట్‌లో
చివరితేదీ :ఆగస్టు 30
వెబ్‌సైట్ : www.cmet.gov.in

సంగారెడ్డి డీఎంహెచ్‌ఓలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు

హైదరాబాద్ : సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం (డీఎంహెచ్‌ఓ)లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
పోస్టు :సివిల్ అసిస్టెంట్ సర్జన్
మొత్తం ఖాళీలు :10 అర్హత :ఎంబీబీఎస్ ఉత్తీర్ణత
ఎంపిక :మెరిట్ ఆధారంగా దరఖాస్తు :ఆఫ్‌లైన్‌లో
చివరితేదీ :ఆగస్టు 10
వెబ్‌సైట్ : https://sangareddy.telangana.gov.in

100 మీటర్ల పరుగులో విజేతగా నిలిచిన క్రీడాకారుడు?

టోక్యో ఒలింపిక్స్–2021 పురుషుల 100 మీటర్ల రేసులో ఇటలీ స్ప్రింటర్ మార్సెల్ జాకబ్స్ విజేతగా నిలిచాడు. 2021, ఆగస్టు 1న జరిగిన పురుషుల వంద మీటర్ల పరుగులో జాకబ్స్ పోటీని అందరికంటే ముందుగా 9.80 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచాడు. అమెరికన్ ఫ్రెడ్ కెర్లీ 9.84 సెకన్ల టైమింగ్‌తో రజతం... కెనడాకు చెందిన అండ్రీ డి గ్రేస్ (9.89 సెకన్లు) కాంస్యం గెలిచారు. గత ఒలింపిక్స్ ముగిసే సమయానికి అసలు జాకబ్స్ పూర్తిస్థాయి స్ప్రింటరే కాదు. లాంగ్‌జంప్‌లో పోటీపడే ఈ ఇటాలియన్ గత రెండేళ్లుగా షార్ట్ డిస్టెన్స్ రన్‌ను ప్రాక్టీస్ చేశాడు. తాజాగా పతకం సాధించాడు.
క్విక్ రివ్యూ :
ఏమిటి : టోక్యో ఒలింపిక్స్–2021 పురుషుల 100 మీటర్ల రేసులో విజేతగా నిలిచిన క్రీడాకారుడు?
ఎప్పుడు : ఆగస్టు 1, 2021
ఎవరు : ఇటలీ స్ప్రింటర్ మార్సెల్ జాకబ్స్
ఎక్కడ : టోక్యో, జపాన్
పురుషుల టెన్నిస్‌లో స్వర్ణం సాధించిన క్రీడాకారుడు?
టోక్యో ఒలింపిక్స్–2021లో భాగంగా నిర్వహించిన టెన్నిస్ పోటీల్లో జర్మనీ టెన్నిస్ ప్లేయర్ అలెగ్జాండర్ జ్వెరెవ్ విజేతగా నిలిచాడు.
2021, ఆగస్టు 1న జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో జ్వెరెవ్ 6–3, 6–1తో కరెన్ కచనోవ్ (ఆర్ఓసీ)పై గెలుపొంది తన కెరీర్‌లో తొలి ఒలింపిక్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అంతేకాకుండా జర్మనీ తరఫున దిగ్గజ క్రీడాకారిణి స్టెఫీ గ్రాఫ్ (1988 సియోల్) తర్వాత సింగిల్స్‌లో పసిడి పతకం నెగ్గిన టెన్నిస్ ప్లేయర్‌గా జ్వెరెవ్ నిలిచాడు.
క్విక్ రివ్యూ :
ఏమిటి :టోక్యో ఒలింపిక్స్–2021 పురుషుల టెన్నిస్‌లో స్వర్ణం సాధించిన క్రీడాకారుడు?
ఎప్పుడు :ఆగస్టు 1, 2021
ఎవరు :జర్మనీ టెన్నిస్ ప్లేయర్ అలెగ్జాండర్ జ్వెరెవ్
ఎక్కడ :టోక్యో, జపాన్
ప్రిపరేషన్ ఇలా చేస్తే.. కొలువు ఖాయం
ఏ ఉద్యోగ పరీక్ష అయినా.. జనరల్ స్టడీస్ తప్పనిసరిగా ఉంటుంది. కాబట్టి అభ్యర్థులు జనరల్ స్టడీస్ అంశాలుగా పేర్కొనే ఏపీ, ఇండియన్ హిస్టరీ; జాగ్రఫీ, ఎకానమీ, పాలిటీ, సైన్స్ అండ్ రాష్ట్ర స్థాయి అంశాలు.. ఏపీ ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడుతున్న అభ్యర్థులు.. రాష్ట్ర స్థాయి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ చదవాలి. ప్రధానంగా రాష్ట్ర భౌగోళిక పరిస్థితులు, చరిత్ర, సహజ వనరులు, కళలు–సంస్కృతి, రాష్ట్ర చరిత్రకు సంబంధించిన ప్రధాన ఘట్టాలను అవపోసన పట్టాలి. సహజ వనరులు ఎక్కువగా లభ్యమయ్యే ప్రదేశాలు, సదరు సహజ వనరులు అభివృద్ధికి దోహదపడుతున్న తీరును తెలుసుకోవాలి.
ప్రభుత్వ పథకాలు..
జనరల్ స్టడీస్‌తోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపైనా అభ్యర్థులు దృష్టిపెట్టాలి. ముఖ్యంగా నవ రత్నాలు.. ఉద్దేశాలు, లక్షిత వర్గాలు, వాటికి బడ్జెట్ కేటాయింపులు, ఇప్పటి వరకు లబ్ధి పొందిన వారి సంఖ్య వంటి అంశాలపై గణాంక సహిత వివరాలతో సంసిద్ధంగా ఉండాలి. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల(ఉదా: ఐటీ పాలసీ, పారిశ్రామిక ప్రణాళిక, ఉపాధి కల్పనకు తీసుకుంటున్న చర్యలు) గురించి తెలుసుకోవాలి.

బీఎస్ఎఫ్‌లో జనరల్ డ్యూటీ కానిస్టేబుల్ పోస్టులు

న్యూఢిల్లీ: కేంద్ర హోం శాఖ ఆధీనంలోని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు ప్రక్రియ సోమవారం (ఆగస్టు 9) నుంచి ప్రారంభంకానుంది. ఆసక్తి, అర్హత కలిగినవారు ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకోవాలని బీఎస్ఎఫ్ కోరింది. మహిళా, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
మొత్తం పోస్టులు:269
అర్హత:మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన కోర్సు చేసి ఉండాలి. అభ్యర్థులు 18 నుంచి 23 ఏండ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలి.
ఎత్తు:పురుషులు– 170 సెంటీమీటర్లు, మహిళలు 157 సెంటీమీటర్లు
ఛాతీ:85 సెంటీమీటర్లు
ఎంపిక ప్రక్రియ:శారీరక దారుఢ్యం, అకడమిక్ మార్కులు, వైద్య పరీక్షల ఆధారంగా.
దరఖాస్తు విధానం:ఆన్‌లైన్‌లో
దరఖాస్తులు ప్రారంభం:ఆగస్టు 9
దరఖాస్తులకు చివరితేదీ:సెప్టెంబర్ 22
వెబ్‌సైట్: https://bsf.gov.in/

3డీ ఉక్కు వంతెన

ప్రపంచంలోనే మొట్టమొదటి 3డీ ముద్రిత పాదచారుల ఉక్కు వంతెను ఆమ్‌స్టర్‌డామ్ నగరంలోని ఔడెజిజ్డ్స్ అచ్టెర్‌బుర్‌గ్‌వాల్ కాలువపై నిర్మించారు. ఈ వంతెనను జూలై 22న నెదర్లాండ్స్ రాణి మార్సిమా ప్రారంభించారు.
వార్తల్లో వ్యక్తులు
దానిష్ సిద్ధిఖీ
ఆఫ్ఘనిస్థాన్ కాందహార్‌లోని స్పిన్ బోల్డాక్ జిల్లాలో తాలిబన్లు, ప్రభుత్వ దళాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని చిత్రీకరించడానికి వెళ్లిన భారత ఫొటో జర్నలిస్ట్ దానిష్ సిద్ధిఖీ జూలై 16న హత్యకు గురయ్యారు. పులిట్జర్ అవార్డు అందుకున్న ఆయన రాయిటర్స్ వార్తా సంస్థలో చీఫ్ ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.
బషర్ అసద్
సిరియా దేశ అధ్యక్షుడిగా బషద్‌ర్ అసద్ జూలై 17న ప్రమాణం చేశారు. మే నెలలో జరిగిన ఎన్నికల్లో ఆయన 95.1 శాతం ఓట్లు సాధించారు. ఆయన ఈ పదవిని చేపట్టడం వరుసగా ఇది నాలుగోసారి. ఆ దేశాధ్యక్ష పదవి ఏడేండ్లు ఉంటుంది. 1970లో ఆయన తండ్రి హఫీజ్ సైనిక తిరుగుబాటు ద్వారా అధికార పగ్గాలు చేపట్టారు. 2000లో ఆయన మరణించడంతో బషర్ అధ్యక్షుడయ్యారు.
వైదేహి డోంగ్రే
జూలై 20న నిర్వహించిన మిస్ ఇండియా యూఎస్ఏ–2021 పోటీల్లో మిషిగన్‌కు చెందిన వైదేహి డోంగ్రే విజేతగా నిలిచారు. ప్రస్తుతం ఈమె బిజినెస్ డెవలపర్‌గా పనిచేస్తుంది. 30 రాష్ట్రాల నుంచి 61 మంది పాల్గొన్న ఈ పోటీలో తొలి రన్నరప్‌గా జార్జియాకు చెందిన ఆర్షి లాలాని నిలిచారు.
జూకంటి జగన్నాథం
ఈ అవార్డు కింద రూ.25 వేల నగదు అందజేస్తారు.
ఎల్లూరి శివారెడ్డి
తెలుగు యూనివర్సిటీ మాజీ వైస్‌చాన్సలర్, సాహితీవేత్త ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే దాశరథి కృష్ణమాచార్య–2021 పురస్కారానికి జూలై 21న ఎంపికయ్యారు. ఈ అవార్డు కింద రూ.1,01,116 నగదును అందజేస్తారు. ఆయన 1945, ఏప్రిల్ 7న మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్లూరు గ్రామంలో జన్మించారు.

ఆరోగ్య శాఖలో 3,390 ఎంఎల్‌హెచ్‌పీ ఉద్యోగాలు భర్తీ..!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది.
ఇప్పటికే 2,900 మంది మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్‌హెచ్‌పీలు)ను నియమించిన ప్రభుత్వం.. ఈ నెలాఖరుకల్లా మరో 3,390 మందికి ఉద్యోగాలు ఇవ్వబోతోంది. డిసెంబర్ చివరికి వైద్య, ఆరోగ్య శాఖలో వివిధ విభాగాలకు చెందిన 6 వేలకు పైగా పోస్టులను భర్తీ చేయనుంది. సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్య శాఖ ఈ చర్యలు చేపట్టింది. ఎంఎల్‌హెచ్‌పీల నియామకం కోసం ఆర్థిక శాఖకు లేఖ రాసింది. దీనికి ఆర్థిక శాఖ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఈ నెలలోనే అన్ని జిల్లాల్లో నోటిఫికేషన్‌లిచ్చి 3,390 మంది ఎంఎల్‌హెచ్‌పీలను నియమించనున్నారు. ఆగస్ట్ చివరి నాటికి నియామక ప్రక్రియ పూర్తి చేసి ఎంఎల్‌హెచ్‌పీల ద్వారా సేవలందించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో బీఎస్సీ నర్సింగ్ అర్హత ఉన్న ఒక ఎంఎల్‌హెచ్‌పీతో పాటు ఒక ఏఎన్ఎం ఉంటారు. ఈ క్లినిక్‌లలో 12 రకాల సేవలు.. 65 రకాల మందులు, 14 రకాల నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.

మొటిమలు మాయం!

చంద్రబింబం లాంటి వదనం. కానీ, మొటిమలతో ముఖారవిందం వికారంగా మారిపోయిందని బాధపడుతుంటారు. పింపుల్స్‌ను తగ్గించుకోవడానికి రకరకాల క్రీములు వాడుతుంటారు. కానీ, మొటిమలు రావడానికి గల కారణాలు తెలుసుకొని, వాటిని నివారించగలిగితే ఈ సమస్య చాలా వరకు తీరుతుంది.

జిడ్డు చర్మం ఉన్నవారికి మొటిమలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రోజులో నాలుగైదుసార్లు చల్లటి నీటితో ముఖం శుభ్రం చేసుకుంటూ ఉండాలి. ఉదయం, సాయంత్రం రోజ్‌వాటర్‌తో ముఖం కడిగితే మొటిమల తీవ్రత తగ్గుతుంది.

నూనె పదార్థాలు మొటిమలకు కారణం అవుతాయి. రెగ్యులర్ డైట్‌లో నూనె శాతం తగ్గించాలి. సమతుల ఆహారం తీసుకోవాలి. నీళ్లు బాగా తాగాలి. పండ్ల రసాలు తీసుకోవాలి.

డిప్రెషన్‌లో ఉన్నవారికి సైతం మొటిమలు వచ్చే అవకాశం ఉందని పలు పరిశోధనలు చెబుతున్నాయి. మానసికంగా సంతోషంగా ఉండాలి. ఆహారం విషయంలో సమయపాలన పాటించకపోవడం వల్ల కాలేయంలో ఉత్పత్తి అయ్యే యాసిడ్లు మొటిమలకు దారి తీస్తాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, సమయానికి తగు ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలి.

కొందరు మొటిమలను గిచ్చేస్తుంటారు. దీనివల్ల ఇన్‌ఫెక్షన్ పెరగడమే కాకుండా ఆ ప్రాంతంలో చర్మంపై గుల్లలు ఏర్పడతాయి. మొటిమలు ఉన్న వాళ్లు టమాటా, నిమ్మ, నారింజ వంటి సిట్రస్ పాళ్లు ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయల ప్యాక్‌లు వేసుకోకూడదు.

ఫేస్‌వాష్‌లను ఉపయోగించడం వల్ల మొటిమలు తగ్గుముఖం పడతాయి. కలబంద జెల్‌తో కస్తూరి కలిపి ఫేస్‌ప్యాక్‌గా వేసుకున్నా మొటిమలకు చెక్ పెట్టవచ్చు.

ముఖానికి నిమ్మరసం రాసుకోవడం వల్ల లాభాలు..?

నవ తరంగాలు ,హైదరాబాద్:

చర్మ సమస్యలు తరచూ వేధిస్తూ ఉంటాయి. ఇటువంటి సమస్యలకు బయట లభించే క్రీములు వాడడం కంటే ఇంట్లో ఉండే పదార్థాలతో ముఖాన్ని అందంగా చేసుకోవచ్చు. ఇప్పుడు నిమ్మకాయను ముఖానికి ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం.. నిమ్మకాయ ఆరోగ్యానికి మాత్రమే కాదు అందానికి కూడా బాగా ఉపయోగపడుతుంది. నిమ్మకాయలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు సమృద్ధిగా ఉన్నాయి.పైగా నిమ్మకాయ వాడడం వల్ల ఎటువంటి సమస్యలు రావు.

ముందుగా ఒక బౌల్ లో కొద్దిగా పాలు, ఆరెంజ్ తొక్కల పొడి, నిమ్మరసం కలిపి మీ ముఖానికి అప్లై చేసుకుని కొద్దీ సేపటి తర్వాత శుభ్రం చేసుకుంటే మీ చర్మ సమస్యలు దూరం అవుతాయి.ఇది ముఖానికి నాచురల్ స్క్రబ్ లాగా ఉపయోగపడుతుంది.మీ ముఖం అందంగా మచ్చలు లేకుండా కాంతివంతంగా మారాలంటే అరటి పండు గుజ్జులో,కొద్దిగా నిమ్మరసం వేసుకుని కలిపి మీ ముఖానికి రాసుకుని పది నిముషాల తర్వాత కడిగేసుకుంటే మీ ముఖహం అందంగా మారుతుంది.

చాలా మంది పొడిబారిన చర్మం వల్ల ఏది వాడాలన్నభయపడుతూ ఉంటారు.అలంటి వారు నిమ్మరసం, తేనే, కొద్దిగా ఉడికించి ముద్దా చేసుకున్న క్యాబేజీ ని బాగా కలిపి పేస్ట్‌లాగాచేసుకుని ముఖానికి అప్లైచేసుకుని 10 నిముషాల తర్వాత కడిగితే మంచి ఫలితం ఉంటుంది.

మేకప్‌తో నిద్రపోతున్నారా..

నవ తరంగాలు ,హైదరాబాద్:

ఏదైనా శుభకార్యానికి వెళ్లాలంటే మగవాళ్లకు షర్ట్, ప్యాంట్ వేసుకుంటే సరిపోతుంది. కానీ ఆడవాళ్ల అలంకరణ అంత ఈజీగా పూర్తికాదు. వాళ్లు డ్రెస్సింగ్‌తోపాటు కేశాలంకరణ చేసుకోవాలి. ముఖానికి ఫౌడర్లు వేయాలి. కళ్లకు ఐ లైనర్ రాయాలి. పెదాలకు లిప్‌స్టిక్ పెట్టాలి. అందుకు ఎంత సమయం పట్టినా సరే ఓపిగ్గా మేకప్ అవుతారు ఆడవాళ్లు. కానీ ఫంక్షన్ నుంచి తిరిగొచ్చిన తర్వాత వాటిని తీసేయడంలో మాత్రం చాలామంది బద్ధకిస్తారు. మేకప్ అలాగే ఉంచుకుని నిద్రపోతారు. కానీ దీనివల్ల చిన్నచిన్న అనారోగ్య సమస్యల బారినపడే ప్రమాదం ఉందని చెబుతున్నారు వైద్య నిపుణులు. ఇంతకు ఆ సమస్యలు ఏమిటో మనం కూడా తెలుసుకుందామా..?

కళ్లుఅందంగాకనిపించడంకోసంఐలైనర్, మస్కారా లాంటి వాటిని రాసుకుంటాం. అవికళ్లఅందాన్నిరెట్టింపుచేస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ రాత్రి పడుకునే ముందు వాటిని తీసేయకపోతే కళ్ల నుంచి నీరు కారడం, కళ్లు ఎర్రగా మారడం, కంటి దురద వంటి సమస్యలు వస్తాయి. అందుకే పడుకునే ముందు ఐ మేకప్‌ను రిమూవర్‌తో తుడిచేయాలని, కళ్లను శుభ్రంగా చన్నీళ్లతో కడిగేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఇక ముఖంపై ఉన్న మేకప్‌ని తొలగించుకోకుండా ఎక్కువ సేపు ఉంచడంవల్ల అనేక చర్మ సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖంపైమేకప్‌నువదిలేయడంవల్లచర్మం పొడిబారి పోతుందని, వ్యర్థాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోతాయని అంటున్నారు. తర్వాత రావాల్సిన ముడుతలు ముందే వస్తాయంటున్నారు. కాబట్టి పడుకునే ముందు రిమూవర్‌తో మేకప్‌ను తొలగించుకోవడం ఉత్తమం. అదేవిధంగా పెదాలకు పెట్టుకునేలిప్‌స్టిక్‌ను కూడా పడుకునే ముందు తీసివేయకపోతే సమస్యలే అంటున్నారు నిపుణులు. లిప్‌స్టిక్‌ను ఎక్కువసేపు తొలగించకుండా వదిలేస్తే అది పెదాలపై ఉండే తేమను పీల్చుకుంటుందట. దాంతో పెదాలు పొడిబారిపోయి పగుళ్లు వస్తాయట. ఈ పగుళ్లుతీవ్రంగావేధిస్తాయికాబట్టిపడుకునే ముందు లిప్‌స్టిక్‌ను తీసేయడమే మేలు.

మట్టితో మృదుత్వం

ప్రస్తుతం మార్కెట్లో చర్మ సంరక్షణ, నిగారింపు కోసం రకరకాల క్రీములు, లోషన్లు అందుబాటులో ఉన్నాయి. మరి అమ్మమ్మలు,నానమ్మలకాలంలోచర్మం అంతఆరోగ్యంగాఎలాఉండేదంటారా? మట్టిస్నానమేవాళ్లమేనికాంతిరహస్యం. ముల్తానీ మట్టి, పసుపు, రోజ్ పౌడర్, నారింజ తొక్క పొడి, గంధపు పొడి.. ఇలా సహజసిద్ధమైన పదార్థాలనే వారు ఉపయోగించారు. ముఖ్యంగా ముల్తానీమట్టిసుగుణాలపైఅనుమానమే అవసరం లేదు. ఇది హానికర నూనెలను గ్రహించి,మొటిమలనుదూరంచేస్తుంది. ముఖంపై ముడతలు రాకుండా నివారిస్తుంది.వాడకమూతేలికే.ముల్తానీ మట్టిలో కొన్ని నీళ్లు పోసి పేస్ట్‌లా చేయాలి. దాన్ని ముఖంపై, మెడపై రాసుకొని, పావుగంట తర్వాత చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఆపైన వెంటనే మాయిశ్చరైజర్ పూయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే, చర్మ సమస్యలు తగ్గుతాయి. ముల్తానీమట్టిలో నారింజ తొక్క పొడి, పసుపు, గంధపు పొడి కూడా కలుపుకోవచ్చు.

బ్యాంక్ ఆఫ్ బరోడాకు బంపర్ లాభం

ముంబై : జూన్ త్రైమాసికం ఫలితాలను బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) (Bank of Baroda) విడుదల చేసింది. తొలి త్రైమాసికంలో బ్యాంక్ ఆఫ్ బరోడా బంపర్ లాభాన్ని ఆర్జించింది. ఈ త్రైమాసికంలో బ్యాంక్ నష్టాల నుంచి లాభాలను పొందింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.864 కోట్ల నష్టంతో పోలిస్తే.. ఏప్రిల్ నుంచి జూన్ వరకు బ్యాంక్ రూ.1,208 కోట్ల లాభాన్ని అందుకున్నది. వడ్డీ ఆదాయాలు (ఎన్ఐఐ) 15.7 శాతం పెరిగాయి. ఇది జూన్ త్రైమాసికంలో రూ.7,892 కోట్లుగా ఉన్నది. గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో రూ.6816 కోట్లుగా ఉన్నది. ఎన్‌పీఏలలో స్వల్ప క్షీణత కనిపించింది.

బ్యాంకు నెట్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్ఎన్‌పీఏ) మార్చి త్రైమాసికంలో 3.09 శాతంతో పోలిస్తే 3.03 శాతంగా ఉన్నాయి. మరోవైపు, గ్రాస్ నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ (జీఎన్‌పీఏ) 8.86 శాతంగా ఉండగా.. మార్చి త్రైమాసికంలో 8.87 శాతంగా నమోదయ్యాయి. ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌ల ప్రకారం, ఆర్గానిక్ రిటైల్ లోన్స్ 11.8 శాతం పెరిగాయి. వాహన రుణాలలో 25 శాతం, వ్యక్తిగతరుణాలలో 19.5 శాతం పెరుగుదల ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా షేర్లు శుక్రవారం నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో 1.27 శాతం పెరిగి రూ.83.50 వద్ద ముగిశాయి.

ఓలా స్కూటర్‌లో రివర్స్ గేర్..

ముంబై : మరో వారం రోజుల్లో మార్కెట్లోకి రానున్న ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ (Ola Scooter) లో రివర్స్ గేర్‌ను అమర్చినట్లు సదరు కంపెనీ తెలిపింది. దీనికి సంబంధించినవీడియోనుకంపెనీవిడుదల చేసింది. ఈ వీడియోలో స్కూటర్ రివర్స్‌లో వెళ్తున్నట్లు కనిపిస్తుంది. అయితే, ఈ విషయాన్ని కంపెనీ సీఈవో భావేష్ అగర్వాల్ కూడా రివర్స్‌లో రాసి ఆశ్చర్యంలో ముంచెత్తారు.

ఓలా కంపెనీ తమ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ఆగస్ట్ 15 నమార్కెట్లోకి విడుదలచేసేందుకు సర్వంసిద్ధం చేసుకున్నది. భారతీయ రోడ్లపై రివర్స్ గేర్ కలిగివున్న తొలి స్కూటర్ ఇదే కానున్నది. దీనికిసంబంధించిన 17 సెకండ్ల నిడివిగల వీడియోను కంపెనీ సీఈవో భావేష్ అగర్వాల్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ వీడియో ఇప్పుడు ఆటో మార్కెట్‌లోసంచలనంగామారింది. 'లిజన్ టు మీ నౌ' అనే ఇంగ్లిష్ అక్షరాలను రివర్స్‌లో రాసి పోస్ట్ చేయడంతో ఎంతో ఆకట్టుకుంటున్నది.

కేవలం ఒక్క రోజులోనే లక్ష స్కూటర్లకు ఆర్డర్లు వచ్చాయి. దీని ధరను కంపెనీ ఇంతవరకు బయటకు చెప్పలేదు. అయితే, రూ.85,000 వరకు ఉండొచ్చని మార్కెట్ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఒకసారి ఛార్జ్ చేస్తే 150 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. దీనిలో రెండు హెల్మెట్లు పెట్టుకునే సౌకర్యం ఉన్నది. కేవలం 18 నిమిషాల్లో 50 శాతం బ్యాటరీని ఛార్జ్ చేసుకోవచ్చనేవి ఈ స్కూటర్ ప్రత్యేకతలు. ఛార్జ్‌చేసుకోవడానికివీలుగాదేశవ్యాప్తంగా 400 పట్టణాల్లో లక్షకుపైగా ఛార్జింగ్ పాయింట్స్ ఏర్పాటుచేశారు.

తక్కువ వడ్డీరేటుకు పర్సనల్ లోన్

చాలా మంది స్వల్పకాలిక ఆర్థిక అవసరాల కోసం పర్సనల్ లోన్లు తీసుకుంటారు. మీ అవసరాలను బట్టి, మీ ఆదాయ వనరులను బట్టి ఒక బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ నుంచి పర్సనల్ లోన్ తీసుకోవచ్చు. పర్సనల్ లోన్ తీసుకునేవారు పే స్లిప్‌లు, ఐటీఆర్ ఫామ్, ఇతర లోన్ అప్రూవ్డ్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ లోన్ అప్లికేషన్ ఆమోదంపొందితే 2-7 రోజుల్లోనే పర్సనల్ లోన్ల పంపిణీ పూర్తవుతుంది. ప్రీ-అప్రూవ్డ్ లోన్ల విషయంలో కొన్ని బ్యాంకులు తొందరగానే దరఖాస్తులను ఆమోదిస్తాయి. బ్యాంకు వెబ్‌సైట్‌లో పేర్కొన్న వివరాల మేరకు పర్సనల్ లోన్ పొందడానికి అర్హులైతే..అందుకుసంబంధించినపత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. మీకు నెలవారీగా వచ్చే ఆదాయంపై ఆధారపడి బ్యాంకులు పర్సనల్ లోన్లు గరిష్ఠ స్థాయిలో ఇస్తాఇ. మీ ఆదాయాన్ని బట్టి భారత్‌లో రూ.50 లక్షల వరకు పర్సనల్ లోన్ తీసుకోవచ్చు. అదీ కూడా మీ ఆదాయంతోపాటు క్రెడిట్ హిస్టరీ, క్రెడిట్ స్కోర్‌పై ఆధారపడి ఉంటుంది.

పర్సనల్ లోన్‌పై వడ్డీరేటు ఇలా..

పర్సనల్ లోన్ తీసుకోవడమూ తిరిగి చెల్లించడం తేలిక. సిబిల్ స్కోర్‌ను బట్టే వడ్డీరేటు ఖరారవుతుంది. సాధారణంగా పర్సనల్ లోన్లపై వార్షిక ప్రాతిపదికన 10-24శాతం మధ్య ఉంటుంది. అదీ క్రెడిట్ ప్రొఫైల్‌తోపాటు పేమెంట్ హిస్టరీ, ఉద్యోగి, ఆయన పని చేస్తున్న సంస్థ యాజమాన్యం తదితర అంశాలపై ఇది ఆధారపడుతుంది.

పర్సనల్ లోన్ వడ్డీ ఖరారుకు ఇలా..

స్వయం ఉపాధి లేదా వేతనంపై పని చేస్తున్న మీ నెలవారీ ఆదాయాన్ని బట్టి ఆన్‌లైన్‌లో

పర్సనల్ లోన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మీ క్రెడిట్ స్కోర్‌ను బట్టి మీరు తీసుకునే ఆన్‌లైన్ రుణాలపై వడ్డీరేటు ఖరారవుతుంది. మీ యాజమాన్యానికి గల పరపతి కూడా ముఖ్యమే.

క్రెడిట్ స్కోర్.. రుణాల రీ పేమెంట్

క్రెడిట్ స్కోర్‌తోపాటు గతంలో తీసుకున్న రుణాలనుబట్టిమీపర్సనల్‌లోన్‌పైవడ్డీరేటు నిర్ణయం అవుతుంది. సంబంధిత బ్యాంకు శాఖతో మీకు గల అనుబంధం కూడా వడ్డీరేటు ఖరారులో కీలకమౌతుంది.

క్రెడిట్ స్కోర్‌ను బట్టే..

క్రెడిట్ స్కోర్‌ను బట్టే మీరు సమర్థులా.. కాదా.. అన్న సంగతి తేలిపోతుంది. క్రెడిట్ స్కోర్ మెరుగ్గా ఉంటే తక్కువ వడ్డీరేటుపై పర్సనల్ లోన్ పొందడం తేలిక. క్రెడిట్ స్కోర్, పాత రుణ చెల్లింపుల హిస్టరీని బట్టి మీకు మంజూరయ్యే లోన్ మొత్తం, దాని విధి విధానాలు నిర్ణయమవుతాయి. అధిక క్రెడిట్ స్కోర్ కొనసాగిస్తూ ఉంటే తక్కువ వడ్డీరేటుపైనే పర్సనల్ లోన్ పొందొచ్చు.

తాకట్టుపై లోన్ తీసుకోవడమే బెస్ట్

సేవింగ్స్ ఖాతా, సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్ సమర్పించి సెక్యూర్డ్ పర్సనల్ లోన్ పొందడం తేలిక. అన్ సెక్యూర్డ్ పర్సనల్ లోన్ పొందడం తేలికైనా బ్యాంకర్లు తాకట్టు పెట్టుకునే పర్సనల్ లోన్ ఇస్తారు. తాకట్టు లేని రుణాలపై వడ్డీరేటు ఎక్కువగా ఉంటుంది. కనుక తాకట్టు ఉంటేనే తక్కువ వడ్డీపై పర్సనల్ లోన్లను బ్యాంకులు మంజూరు చేస్తాయి.

బ్యాంకుల్లో రుణాలకు ప్రియారిటీ

ఆర్థికేతర బ్యాంకింగ్ సంస్థల (ఎన్బీఎఫ్‌సీ) వద్దకంటే బ్యాంకుల్లో పర్సనల్ లోన్లు తీసుకోవడం మేలు. బ్యాంకుల్లో తక్కువ వడ్డీరేటుపై వ్యక్తిగత రుణాలు మంజూరవుతాయి. ఎన్బీఎఫ్‌సీలో త్వరితగతిన రుణం ఆఫర్ చేస్తారు. ఎన్బీఎఫ్‌సీలు లేదా ప్రైవేట్ బ్యాంకర్లు అధిక వడ్డీరేటు వసూలు చేస్తాయి.

చెల్లింపు కాలాన్ని బట్టే వడ్డీరేట్లు ఖరారు

పర్సనల్ రుణాల చెల్లింపు కాలాన్ని బట్టి వాటిపై విభిన్న వడ్డీరేట్లు ఖరారు చేస్తాయి బ్యాంకులు.. సుదీర్ఘ కాలం వాయిదాలు కొనసాగితే ఎక్కువ వడ్డీరేటు పడుతుంది. తక్కువ కాలమైతే వడ్డీరేటు చాలా తక్కువగా ఉంటుంది. ఒకటి కంటే ఎక్కువ బ్యాంకుల వద్ద పర్సనల్ లోన్ కోసం దరఖాస్తు చేయొద్దని చెబుతున్నారు. క్రెడిట్ ఎంక్వైరీలు పర్సనల్ లోన్లను రిస్క్‌గా మార్చేస్తాయి.

స్మార్ట్‌ఫోన్‌పై భారీ డిస్కౌంట్..!

న్యూఢిల్లీ: చైనాకు చెందిన షావోమీ కంపెనీ ఐదు నెలల క్రితం రిలీజ్ చేసిన రెడ్‌మీ నోట్ 10 ప్రో మ్యాక్స్ మోడల్ స్మార్ట్‌ఫోన్ (Smart Phone) బాగా పాపులర్ అయ్యింది. ఈ పాపులర్ స్మార్ట్‌ఫోన్‌ను వినియోగదారులు ఎగబడి కొనుగోలు చేశారు. ఇంత పాపులారిటీ సాధించిన ఈ ఫోన్ ఇప్పుడు సాధారణ ధర కంటే రూ.2,750 తక్కువకే మీ సొంతం కానుంది. ప్రస్తుతం అమెజాన్‌లో కొనసాగుతున్న గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ సేల్‌లో ఫోన్ కొనుగోలు చేసిన వారికి ఈ ఆఫర్ అమలు కానుంది.

రెడ్‌మీ నోట్ 10 సిరీస్‌లో రిలీజ్ చేసిన రెడ్‌మీ నోట్ 10 ప్రో మ్యాక్స్ స్మార్ట్‌ఫోన్‌పై కూపన్ ఆఫర్‌తో పాటు ఎస్‌బీఐ కార్డ్ ఆఫర్ కూడా ఉన్నది. రెండు ఆఫర్లు కలిపి రూ.2,750 డిస్కౌంట్‌తో రెడ్‌మీ నోట్ 10 ప్రో మ్యాక్స్ స్మార్ట్‌ఫోన్‌ను సొంతం చేసుకోవచ్చు. రెడ్‌మీ నోట్ 10 ప్రో మ్యాక్స్ 6 జీబీ ర్యామ్ + 128 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.19,999గా, అదేవిధంగా 8 జీబీ ర్యామ్ + 128 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.21,999గా ఉన్నది.

ఆగస్టు 9 వరకు ఆఫర్ అందుబాటులో.. 6 జీబీ ర్యామ్ + 128 జీబీ స్టోరేజ్ వేరియంట్‌పై రూ.1,000 కూపన్ లభిస్తుంది. ఇక రెండు వేరియంట్లపైనా ఎస్‌బీఐ కార్డుతో రూ.1,750 ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. అంటే రూ.19,999 విలువైన రెడ్‌మీ నోట్ 10 ప్రో మ్యాక్స్ 6 జీబీ ర్యామ్ + 128 జీబీ స్టోరేజ్ వేరియంట్ ఫోన్‌ను కూపన్, ఎస్‌బీఐ కార్డ్ డిస్కౌంట్‌తో కలిపి రూ.17,249కే సొంతం చేసుకోవచ్చు. ఆగస్టు 9న అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ సేల్ ముగిసేవరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది.

రెడ్‌మీ నోట్ 10 ప్రో మ్యాక్స్ స్మార్ట్‌ఫోన్ గత మార్చిలో రిలీజ్ అయింది. రెడ్‌మీ నోట్ 10 సిరీస్‌లో ఈ స్మార్ట్‌ఫోన్‌తోపాటు రెడ్‌మీ నోట్ 10, రెడ్‌మీ నోట్ 10 ప్రో కూడా వచ్చాయి. ఆ తర్వాత రెడ్‌మీ నోట్ 10ఎస్, రెడ్‌మీ నోట్ 10టీ 5జీ మోడల్స్ కూడా రిలీజ్ అయ్యాయి. రెడ్‌మీ నోట్ 10 ప్రో మ్యాక్స్ డీటెయిల్డ్ స్పెసిఫికేషన్స్ చూస్తే.. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 6.67 అంగుళాల ఫుల్ హెచ్‌డీ+ సూపర్ అమొలెడ్ డిస్‌ప్లే ఉంది. ఈ మొబైల్ క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 732జీ ప్రాసెసర్‌తో పనిచేస్తుంది.

అనాధలకు ప్రభుత్వమే తల్లీతండ్రి కొత్త చట్టం అమలుకు నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

గర్వించే విధంగా, ఇతర రాష్ట్రాలన్నీ అనుసరించే విధంగా సూచిస్తామని కమిటీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే అనేక రంగాల్లో దేశానికి ఆదర్శవంతంగా ఉందని, ఈ అనాధల కోసం అమలు చేసే విధానం వీటన్నింటిని మించి ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనాధగా ఈ ప్రభుత్వ సంరక్షణలోకి వచ్చిన పిల్లలు ఎదిగి, స్థిరపడి తల్లిదండ్రులుగా మారే వరకు, కుటుంబంగా తయారు అయ్యే వరకు ప్రభుత్వమే వారికి తల్లిదండ్రులుగా అన్నిరకాల బాధ్యతలు తీసుకునే విధంగా కొత్త విధానం తీసుకు వచ్చేందుకు ప్రతిపాదిస్తామని చెప్పారు. ఇందుకోసం న్యాయపర ఇబ్బందులు లేకుండా చూసి పకడ్బందీగా ఈ విధానాన్ని రూపొందించేలా ప్రతిపాదనలు చేస్తామన్నారు.పాత చట్టాలకు మార్పులు చేయడం, పాత విధానాన్ని సవరించడం కాకుండా సంపూర్ణంగా, సమగ్రంగా కొత్త విధానం , కొత్త చట్టం ఉండే విధంగా ఈ సబ్ కమిటీ కసరత్తు చేసి ప్రతిపాదనలు చేస్తుందన్నారు

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో వివిధ వర్గాలకు అమలవుతున్న సంక్షేమ పథకాల కంటే గొప్పగా, మరింత ఎక్కువగా అనాధల సంరక్షణ కోసం అమలయ్యే విధంగా రానున్న నూతన విధానాన్ని సూచిస్తామన్నారు.ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశు విహార్ లు, హోమ్స్, ఆశ్రమాలను పటిష్టంగా తయారుచేస్తూ, ప్రైవేట్ ఆధ్వర్యంలో సేవా దృక్పథంతో గొప్పగా నిర్వహిస్తున్న అనాధ ఆశ్రమాలను ప్రోత్సహించే విధంగా ఈ కమిటీ తన సూచనలు సమర్పిస్తుందన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో సభ్యులు పరిశీలించి అభిప్రాయాలు క్రోడీకరించాలని సమావేశంలో నిర్ణయించారు.

కేసీఆర్ ఆలోచనల్లో నుంచి పుట్టిందే టీ కేఫ్..

సామాన్యుడికి సంపూర్ణ భోజనం వడ్డించే అన్నపూర్ణ ఏదో ముఖ్యమైన పని. త్వరగా పూర్తి చేసుకోవాలనే తాపత్రయం. ఇంట్లో భోంచే యకుండానే బయల్దేరుతాం. పనయ్యాక ఏదైనా తినాలని అనిపిస్తుంది. కానీ, దగ్గర్లో హోటల్స్ ఉండకపోవచ్చు. ఉన్నా ఖరీదైన వ్యవహారం కావచ్చు! అలాంటి పరిస్థితుల్లో ఆకలిదూపలను తీర్చే కేఫ్ ఒకటి ఉంది. అదే 'టీ-కేఫ్'. సామాన్యుడికి సంపూర్ణ భోజనం వడ్డించే అన్నపూర్ణ.

నవ తరంగాలు ,బంజారాహిల్స్

రోడ్ నంబర్-12. మొక్కులు తీర్చుకునేందుకు జగన్నాథ స్వామి ఆలయానికి భక్తులు తరలివస్తుంటారు. జగన్నాథుడి గుడి మెట్లెక్కే ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతతతో తిరిగి వెళ్తారని ఓ నమ్మకం.

ఆ పరిసరాల్లో ఇంకో భవనం.. తెలంగాణ భవన్! తెలంగాణ తల్లి దీవెనలతో, కార్యకర్తలకు భరోసా ఇస్తున్న టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం. ఈ భవంతి మెట్లెక్కే ప్రతి ఒక్కరికీ భరోసా దొరుకుతుందన్నవిశ్వాసం. జగన్నాథ స్వామి ఆలయం సమీపంలో, తెలంగాణ భవన్ ఆవరణలో.. అన్నపూర్ణ లాంటి 'టీ-కేఫ్' ఉంది. ఈ క్యాంటీన్ నిత్యం వందలమంది కడుపు నింపుతుంది. తీరొక్క పదార్థాలు, తీరొక్క మనుషులతో కిటకిటలాడే టీ-కేఫ్‌లో కొత్తగా వచ్చినవాళ్లకైతే, 'బంతి భోజనం' తిన్నంత సంతృప్తికలుగుతుంది.కాంపౌండ్‌దాటొచ్చి అందరినీ ఆహ్వానిస్తాయి కమ్మటి ఘుమఘుమలు. చిరునవ్వుతో స్వాగతం పలుకుతున్నట్టు ఉంటుంది కేసీఆర్ చిత్రపటం. ఆ ఫొటో ఉన్న టేబుల్‌పై తినేందుకైతే జనాలు పోటీ పడుతుంటారు. కడుపునిండా భోంచేసి, ఆ చిత్రం ముందు సెల్ఫీతీసుకునిమరీవెళ్తారు.ఆసమయానికి, సాక్షాత్తు కేసీఆర్‌తో కలిసి భోంచేసినంత ఆనందం!

తెలంగాణ దావత్

ఉదయాన్నేటీ-కేఫ్‌ద్వారంతెరుచుకుంటుంది. ఆరు గంటలకు ఇరానీ చాయ్ సిద్ధం అవుతుంది. ఏడు, ఎనిమిది గంటలకల్లా టిఫిన్లు అందుబాటులో ఉంచుతారు. పదకొండు దాటితే ఘుమఘుమలాడే వంటలు తయార్. మధ్యాహ్నానికి సందడి పెరుగుతుంది. దావత్ వాతావరణం కనిపిస్తుంది. అన్నం, కూరలు, చికెన్, పప్పు, సాంబారు,తొక్కులు,పచ్చిపులుసు,వేపుడు, పాపడాలు, పెరుగు..బ్రహ్మాండమైన విందు. భోజనం బాగుంటుందనే విషయాన్ని చాలామంది సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుండటంతో టీ-కేఫ్ వంటకాలు మరింత ఫేమస్అవుతున్నాయి.బంజారాహిల్స్‌లోని ఇతర హోటల్స్‌లో అయితే, ఇలాంటి నాణ్యమైన ఐటమ్స్‌తో భోజనం అంటే.. రూ.250 పైనే ఉంటుంది.

కానీ టీ-కేఫ్‌లో వెజ్ రూ.80 మాత్రమే. నాన్‌వెజ్ కావాలంటే ఇంకో ఇరవై రూపాయలు చెల్లించాలి. టీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం పార్టీ ఆఫీసు నుంచి టోకెన్ తెచ్చుకుంటే సరిపోతుంది.ఎవరైనా ఆకలితో వచ్చినవారికి కడుపు నిండా రుచికరమైన భోజనం అందించాలన్న కేసీఆర్ ఆలోచనకు అనుగుణంగా, కేటీఆర్ ప్రోత్సాహంతో టీ-కేఫ్ నడుస్తున్నది. ఇక్కడ తెలంగాణ పిండివంటలు కూడా లభిస్తున్నాయి. గారెలు, మురుకులు, గరిజలు వంటివన్నీ దొరుకుతున్నాయి. పచ్చిపులుసు, సర్వపిండి తదితర తెలంగాణ బ్రాండ్ఐటమ్స్‌కుమంచిగిరాకీఉంటున్నది. ఒకవైపు సంపూర్ణ భోజనంతో, మరోవైపు నోరూరించే పిండివంటలతో టీ-కేఫ్ రా రమ్మని పిలుస్తుంది.

కోమటిరెడ్డి సంచలన ప్రకటన

(మొదటిపేజీ తరువాయి)

బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. దీంతో కొంతమంది కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి సంబంధించిన పనులు అంటేనే.. ఎవరూ ముందుకు రావడం లేదని ఆయన విమర్శించారు. మూసి ప్రక్షాళన కోసం పార్లమెంట్‌లో మాట్లాడతానని అన్నారు. హిట్లర్ బతికుంటే.. కేసీఆర్ ను చూసి ఏడ్చేవాడని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే, ఎంపీలకు ప్రొటోకాల్ కూడా ఇవ్వడం లేదన్నారు. దళితులకు క్యాబినెట్‌లో స్థానం లేదని..దళిత బంధు పేరుతో మోసం చేయడం సీఎం కేసీఆర్‌కు బాగా తెలుసని చెప్పారు. ఎంపీ స్థానంలో ఉంటూ.. రెండేళ్ల నుంచి అపాయింట్‌మెంట్ అడిగితే ఇంతవరకు దిక్కేలేదని ఆయన పేర్కొన్నారు.

gana కాంగ్రెస్‌లో కోవర్టులు.. కండువా పార్టీదే కానీ గుండెల్లో మాత్రం TRS.. ఆ అంకుల్ అంటే కవితకు ప్రత్యేక అభిమానం! కాంగ్రెస్‌లో కేసీఆర్ దోస్తులెంతమంది ఉన్నారనే లెక్కతీస్తున్నారట అసలైన హస్తం పార్టీ నేతలు. ఇన్నాళ్లు కాంగ్రెస్ సొమ్ము తింటూ గులాబీ బాసుకు గుసగుసలు చెప్పుతున్న వారి చిట్టాపద్దులు అన్నీ హైకమాండ్‌కుఇప్పుడిప్పుడేచేరుతున్నాయట. ఆపరేషన్ ఆకర్ష్ కంటే ముందు ఆపరేషన్ కోవర్ట్‌సంగతేందోచూడాలనుకుంటున్నారట. దీంతో ఇన్నాళ్లూ కాంగ్రెస్ జెండా మోసినట్లు నటిస్తున్న వారు గూడుమారక తప్పని పరిస్థితులు రాబోతున్నాయట. ఇంతకీ కాంగ్రెస్ పార్టీలో కోవర్టులెవరని కొత్త కమిటీ భావిస్తోంది.వారిని గుర్తుపట్టి ఏరిపారేయడం వీరితో సాధ్యమేనా?

సాయి పల్లవి మరో రికారు..

|యూ ట్యూబ్‌ను మకుటంలేని మహారాణిగా ఏలేస్తుంది సాయి పల్లవి. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా సాయి పల్లవి పాటలు మాత్రం సూపర్ డూపర్ హిట్ అవుతున్నాయి. యూట్యూబ్ రికార్డులు తిరగ రాస్తున్నాయి. ఇప్పటికే సాయి పల్లవి చిందేసిన రౌడీ బేబీ 1.2 బిలియన్ వ్యూస్ అందుకుంది.ఫిదా, ఎంసీఏ సినిమాలోని పాటలు కూడా సంచలనం సృష్టించాయి. ఈ కోవలోనే ఇప్పుడు లవ్ స్టోరీ సినిమాలోని సారంగ దరియా పాట గత ఐదు నెలలుగా యూట్యూబ్‌లో రికార్డులు తిరగరాస్తోంది. ప్రేక్షకులు కూడా ఈ జానపద గేయానికి జై కొడుతున్నారు. తాజాగా ఈ పాట 300 మిలియన్ క్లబ్ లో చేరింది.

సాయిపల్లవిమూడోసారి 300మిలియన్ మార్క్ అందుకుంది. ఇదివరకే ఫిదా సినిమాలోని వచ్చిండే పాట 300 మిలియన్ మార్క్ అందుకుని చరిత్ర సృష్టించింది. తాజాగా సారంగదరియా కూడా 300మిలియన్‌మార్క్‌దాటడంతో సాయిపల్లవి అభిమానులు పండగ చేసుకుంటున్నారు. తెలంగాణ జానపద గేయం నుంచి మూలాలు తీసుకొని దానికి సినిమా టచ్ ఇచ్చాడు సుద్దాల అశోక్ తేజ. ఈ పాట విషయంలో అప్పట్లో వివాదం కూడా రేగింది. అయితే ఎలాంటి తప్పులు జరగకుండా ఆ సమస్యను సామరస్యంగా పరిష్కరించారు. అప్పట్లో స్టార్ మా లో వచ్చిన రేలారే రేలా ప్రోగ్రాం సమయంలో సుద్దాల అశోక్ తేజ తన పాట విన్నాడని.. ఇప్పుడు లవ్ స్టోరీలో ఈ పాటను వాడుకున్నారని తెలియగానే అశోక్ తేజకు ఫోన్ చేశానని చెప్పింది కోమలి. ఇది ఎవరి సొంతం కాదు.. నువ్వు పుట్టక ముందే ఈ పాట నా దగ్గరుంది అని చెప్పాడని చెప్పుకొచ్చింది ఈమె. ఏదేమైనా ఎన్నో వివాదాలు దాటుకుని ఈ పాట సంచలనం సృష్టించింది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ..సాయిపల్లవిడాన్స్‌పాటకు ప్రధానబలం.దానికితోడుపవన్‌మ్యూజిక్ కూడా చాలా బాగా హెల్ప్ అయ్యింది. అన్నింటికీ మించి అద్భుతమైన విజువల్స్ ఈ పాటను మరో స్థాయిలో ఉంచాయి. చూస్తుండగానే 50, 100, 200, 300 అంటూ మిలియన్ మార్క్ దాటుకుంటూ వెళ్లిపోతుంది సారంగ దరియా.

ఎవరు మీలో కోటీశ్వరులు

జూనియర్ ఎన్టీఆర్ ఎవరు మీలో కోటీశ్వరులు షో కోసం అభిమానులు ఎంతగా ఎదురుచూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తారక్ మూడేళ్లుగా స్క్రీన్‌పై కనిపించకపోవడంతో ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆగస్టులోనే ఈ షో మొదలు కానుందని షో నిర్వాహకులు ఖరారు చేశారు. ఈ షో కోసం ఏర్పాట్లు కూడా భారీగానే జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే షో తేది దగ్గరకు వస్తుండటంతో వరుస ప్రోమోలను విడుదల చేస్తున్నారు. వీటికి కూడా మంచి రెస్పాన్స్ వస్తుంది. మొదట విడుదలైన ఒక్క ప్రోమోను త్రివిక్రమ్ శ్రీనివాస్ డైరెక్ట్ చేశాడు. ఆ తర్వాత ప్రోమోను సోగ్గాడే చిన్నినాయన దర్శకుడు కళ్యాణ్ కృష్ణ కురసాల తెరకెక్కించాడు. తాజాగా విడుదలైన ఈ ప్రోమో ఆకట్టుకుంటుంది.

ఎవరు మీలో కోటీశ్వరులు షో కోసం జూనియర్ ఎన్టీఆర్ దాదాపు రూ.12 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడు. ఈ షో కోసం తారక్ కూడా తనను తాను చాలా మార్చుకున్నాడు. గతంలో బిగ్ బాస్ సీజన్ వన్ ఈయన హోస్ట్ చేశాడు. ఆ నమ్మకంతోనే ఇంత పెద్ద షోను తారక్ చేతుల్లో పెడుతుంది జెమిని యాజమాన్యం. వాళ్ల నమ్మకాన్ని నిలబెట్టడానికి జూనియర్ కూడా తనవంతు ప్రయత్నం చేస్తున్నాడు. దీనికోసం ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాడు యంగ్ టైగర్. ఇది కేవలం ఒక గేమ్ షో మాదిరి కాకుండా.. ఎమోషనల్ కంటెంట్ ఎక్కువగా ఉండేలా విషయాలు తెలుసుకొని.. వాటి నుంచి ఎమోషన్ పండించాలని ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు విడుదల చేస్తున్న ప్రోమోల్లో కూడా ఎక్కువగా ఎమోషనల్ కంటెంట్ కనిపిస్తుంది. కేవలం కార్యక్రమంలా దీన్ని ప్రమోట్ చేస్తే వర్కవుట్ కాదని.. మనసుకు సంబంధించిన ఆటగా ప్రేక్షకుల వద్దకు తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇక్కడ మనీతో పాటు మనసులు కూడా గెలుచుకోవచ్చు అంటూ తాజాగా విడుదలైన ప్రోమోలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్ ఇప్పుడు అందర్నీ ఆకట్టుకుంటుంది.

చిరంజీవిలూసిఫర్ రీమేక్‌లో విలన్‌గా సత్యదేవ్ ?

ఒకప్పుడు మెగాస్టార్ చిరంజీవిని చూస్తే చాలు అనుకున్నాడు ఆ కుర్రాడు. ఆయన స్ఫూర్తితోనే ఇండస్ట్రీకి వచ్చాడు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ ఇప్పుడు హీరో అయ్యాడు. అలాంటిది ఇప్పుడు తన అభిమాన కథానాయకుడితోనే నటించే అవకాశాన్ని కొట్టేశాడు. అతడే సత్యదేవ్. ఈయన త్వరలోనే మెగాస్టార్ చిరంజీవి సినిమాలో కీలక పాత్రలో నటించబోతున్నాడు. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడు చిరంజీవి. గత 20 ఏళ్లలో కెరీర్‌లో ఎప్పుడూ లేనంత బిజీగా ఉన్నాడు ఈయన. ఒకదాని వెంట మరొక సినిమాను వరసగా సెట్స్ పైకి తీసుకొస్తున్నాడు. ప్రస్తుతం ఈయన కొరటాల శివ దర్శకత్వంలో ఆచార్య సినిమాలో నటిస్తున్నాడు. ఈ చిత్ర షూటింగ్ చివరి దశకు వచ్చేసింది. ఈ సినిమా సెట్స్‌పై ఉండగానే మరో నాలుగు సినిమాలకు కూడా లైన్ క్లియర్ చేశాడు.

తమిళ బ్లాక్ బస్టర్ వేదాళం రీమేక్‌తో పాటు లూసీఫర్‌రీమేక్‌లోకూడానటించబోతున్నాడు మెగాస్టార్. ఈ రెండు సినిమాలు కూడా 2022లోనే విడుదల కానున్నాయి. అందులో ముందు లూసీఫర్ రీమేక్ పట్టాలెక్కబోతుంది. ఈ సినిమా కోసం డేట్స్ కూడా ఇచ్చాడు చిరంజీవి. ఈ చిత్రం కోసం ప్రత్యేకంగా రీమేక్ స్పెషలిస్ట్ అయిన మోహన్ రాజాను తమిళం నుంచి తెచ్చుకున్నాడు చిరు. కేవలం మూడు నెలల్లోనే సినిమాను పూర్తి చేయాలని చూస్తున్నాడు దర్శకుడు మోహన్ రాజా. లూసీఫర్ రీమేక్ కోసం గాడ్ ఫాదర్ అనే టైటిల్ కూడా కన్ఫర్మ్ చేసినట్లు సమాచారం. ఈ సినిమాలో యువ హీరో సత్యదేవ్‌కు అదిరిపోయే అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఉమామహేశ్వర ఉగ్రరూపస్యతో పాటు 2020లో డిజిటల్ రంగంలో వరస విజయాలు అందుకున్నసత్యదేవ్..ఈ మధ్యే తిమ్మరుసుగా వచ్చాడు.ఇదికూడాపర్లేదనిపించింది.ఇప్పుడు చిరు సినిమాలో కనిపించబోతున్నాడని ప్రచారం జరుగుతుంది. లూసీఫర్ రీమేక్‌లో ఈయన కీలక పాత్రలో నటించబోతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి.

మలయాళంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన అనుచరుడి పాత్రలో ఇక్కడ సత్యదేవ్ కనిపించబోతున్నాడని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే సత్యదేవ్ నటించేది అనుచరుడి పాత్రలో కాదని విలన్‌గా నటిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మలయాళంలో వివేక్ ఒబెరాయ్ పోషించిన పాత్రలో సత్యదేవ్ కనిపించబోతున్నాడని తెలుస్తోంది. దీనిపై చిత్ర యూనిట్ ఇంకా అఫిషియల్ అనౌన్స్‌మెంట్ ఇవ్వలేదు.

ఓటీటీకే క్యూ కడుతున్న క్రేజీ సినిమాలు

కరోనా కారణంగా మూతపడిన థియేటర్లు ఈ మధ్యే మళ్లీ తెరుచుకున్నాయి. అయినా కూడా మన నిర్మాతలకు వాటిపై నమ్మకం కుదరడం లేదు. అందుకే థియేటర్స్ ఓపెన్ చేసిన తర్వాత కూడా సినిమాల విడుదల తేదీలు అనౌన్స్ చేయడం లేదు. సరికదా.. ఇప్పుడు కొన్ని సినిమాలను ఓటీటీలోనే విడుదల చేయాలని ఫిక్స్ అయిపోయారు. పైగా మంచి రేట్ కూడా ఇస్తుండటంతో నిర్మాతలు కూడా అటు వైపు అడుగులు వేస్తున్నారు. తమ సినిమాలు థియేటర్స్‌లో విడుదలై సూపర్ హిట్ అయి వసూలు చేసే మొత్తంకంటేకూడాఓటీటీసంస్థలుటెంప్టింగ్ ఆఫర్స్ ఇస్తున్నాయి. దాంతో ఓటీటీ వైపు వెళ్లేందుకు చాలా సినిమాలు చూస్తున్నాయి. ఇప్పటికే వెంకటేష్ నటించిన నారప్ప సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. దీంతో మరిన్ని సినిమాలు కూడా ఓటీటీలో విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నాయి. మరి ఆ సినిమాలేంటో.. వాటికి ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ నుంచి వస్తున్న ఆఫర్లు ఏంటో సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను బట్టి ఒక అంచనా.

Edited, Printed, Pubbblished and Owened Banoth VijayKumar, H-NO.3-10-77, Road Number2 Reddy Colony, Warangal Urban-506001,Telangana State, Editor :Bandi Mogili.
Printed at Rainbow Offset Printers, Hanmakonda, Chowrastha,Warangal Urban-506001. No: TELTEL02002